@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన మీ..
# వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
హైదరాబాద్
శనివారం 22 ఆగస్టు 2026
సంపుటి : 02
సంచిక :51
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు రండి

- తెలంగాణలో పెద్ద ఎత్తున విద్యా కార్యక్రమాలు చేపట్టండి
- ఆక్స్‌ఫర్డ్ ప్రతినిధులను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- లండన్‌లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఆక్స్‌ఫర్డ్ ప్రొఫెసర్లు మాయా ట్యూడర్, ఫైసల్ దేవ్జీతో సీఎం సమావేశం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆక్స్‌ఫర్డ్ ప్రతినిధులను ఆహ్వానించిన సీఎం



హైదరాబాద్

తెలంగాణలో విద్యాకార్యక్రమాలు పెద్ద ఎత్తున విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. లండన్ పర్యటనలో భాగంగా ఆక్స్‌ఫర్డ్ అనుబంధ విద్యా సంస్థలను సందర్శించిన సీఎం రాష్ట్ర ప్రభుత్వంతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఆక్స్‌ఫర్డ్ ప్రొఫెసర్లు సానుకూలంగా స్పందించారని సీఎంవో కార్యాలయం తెలిపింది. తెలంగాణలో విద్యా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. లండన్‌లోని 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని - మిగతా3లో



## జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

- కుల ఆధారిత రిజర్వేషన్లకు వ్యతిరేకంగా భారీ నిరసనలు
- రంగంలోకి పోలీసులు, కేంద్ర బలగాలు!
- దిల్లీ జంతర్ మంతర్ వద్ద పోటెత్తిన ఆందోళనకారులు
- కుల ప్రాతిపదికన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు
- ముందస్తు చర్యగా పోలీసు, పారామిలిటరీ దళాల భారీ మోహరింపు




## పార్టీకి తలనొప్పిగా మారిన వారిని పదవుల నుంచి తప్పించాలి

- సీఎంపై అనవసర ఆరోపణలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం
- తన కుమార్తె సుస్మిత మాట్లాడిన మాటలను కొండా సురేఖ ఖండించాలి
- మంత్రి సురేఖ వివాదంపై ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు సరికాదని, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అన్నారు. ఆమె వ్యాఖ్యలను తామంతా తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మంత్రి కొండా సురేఖ తన కుమార్తె సుస్మిత మాట్లాడిన మాటలను - మిగతా3లో



## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ..

- కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా సమీక్ష
- జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై నడ్డా సమీక్ష
- నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలను సమీక్షించిన నడ్డా
- వ్యాధి లక్షణాలున్నవారిని ముందస్తుగా గుర్తించడం కీలకమన్న కేంద్ర మంత్రి

## యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు

- అంతరిక్ష రంగంలో ప్రతిభకు, పెట్టుబడులకు భారత్‌ను ప్రపంచ కేంద్రంగా మార్చాలి
- దేశ అంతరిక్ష రంగం గురించి కీలక వ్యాఖ్యలు చేసిన నరేంద్ర మోదీ
- వివిధ రంగాలలో అంతరిక్ష సాంకేతికతల విస్తృత అనువర్తనాలను అన్వేషించాలని స్టార్టప్‌లను కోరిన ప్రధాని
- కొన్ని దేశాలు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టట్లేదు : మోదీ



## గత రికార్డులు బ్రేక్

- రాయదుర్గంలో ఎకరా రూ.264 కోట్లు
- టీజీఐఐసీ భూముల వేలంలో రికార్డు ధర
- రాయదుర్గం పాన్‌మక్తాలోని 5.25 ఎకరాలకు టీజీఐఐసీ వేలం
- మూడు నెలల్లోనే భారీగా పెరిగిన ధర



హైదరాబాద్

హైదరాబాద్ నగరంలోని రాయదుర్గంలో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్‌మక్తా ప్రాంతంలోని సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శుక్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రికార్డు స్థాయిలో రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ ఆ సంస్థే దక్కించుకుంది. ఇదే సర్వే నంబర్‌లో ఈ సంవత్సరం మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరా రూ.237 కోట్లు పలికింది. 3 నెలల క్రితంతో పోలిస్తే రూ.27 కోట్ల అధికంగా లభించినట్లయింది. రాయదుర్గంలోని పాన్‌మక్తాలో 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ వేలం నిర్వహించింది. రూ.10కోట్ల చెల్లించి పలు స్థిరాస్తి సంస్థలు ఆన్ లైన్ బిడ్డింగ్?లో పాల్గొన్నాయి. ప్రారంభ ధర రూ.175 కోట్ల నుంచి - మిగతా3లో




## పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్ద రాహుల్ గాంధీ మెరుపు ధర్నా

- వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్
- ఈ నెల 17న మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోలేదన్న రాహుల్
- ఎఫ్ఐఆర్ నమోదు చేసే వరకు తాను ఇక్కడి నుంచి కదిలేది లేదని వెల్లడి

# గీత దాటితే మోతే?

- తిరగబడితే తిరుగుబాటే!
- గాంధీభవన్ నయా ఫార్ములా..
- టీ-కాంగ్రెస్‌లో కొత్త ట్రెండు..
- అర్థం మార్చుకున్న అంతర్గత ప్రజాస్వామ్యం!
- చోటు దక్కని ఎమ్మెల్యేలు, పోర్ట్‌ఫోలియోల కేటాయింపులో వచ్చిన గొడవలు..
- అన్నీ కలిసి అసంతృప్తులు రచ్చకెక్కి.. ఢిల్లీకి తాకింది సెగ.



హైదరాబాద్

రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు వేరు. వాటి రూటే సెపరేటు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కేబినెట్ విస్తరణ చెయ్యబోతే పార్టీలో వచ్చిన తిరుగుబాటు గుర్తుందా? చోటు దక్కని ఎమ్మెల్యేలు, పోర్ట్‌ఫోలియోల కేటాయింపులో వచ్చిన గొడవలు.. అన్నీ కలిసి అసంతృప్తులు రచ్చకెక్కి.. ఢిల్లీకి తాకింది సెగ. సీనియర్లు కొందరు ముఖ్యమంత్రిని బెదిరించినట్టు కూడా వార్తలొచ్చాయి. కానీ, మీ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు నా దగ్గర చెల్లవు.. దమ్ముంటే రాజీనామా చెయ్యండి.. అర నిమిషంలోనే ఆమోదిస్తా.. అని రెబల్ ఎమ్మెల్యేలను హెచ్చరించారు సీఎం డీకే. చివరాఖరికి ముల్లును ముల్లుతోనే తియ్యాలన్న డీకే మార్క్ ఆఫ్ ట్రీట్‌మెంటే నెగ్గింది. ఎగిరెగిరి పడినవాళ్లంతా దారికొచ్చి తోక ముడిచి ఎవరి సీట్లలో వాళ్లు ఒద్దిగ్గా కూర్చున్నారు. డీకే ఫార్ములాతో కర్ణాటక కాంగ్రెస్ కరెక్ట్ లైన్‌లోకి వచ్చిందా లేదా అనేది అటుంచితే, ఒకప్పుడు కాంగ్రెస్‌ని బతికించిన రెబలిజం.. ఇప్పుడు అస్సలు వర్కవుట్ కాదనే మాటైతే నిజం. ఇప్పుడు - మిగతా3లో

# యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు

అంతరిక్ష రంగంలో ప్రపంచ ప్రతిభకు, కంపెనీలకు, పెట్టుబడులకు భారత్ ఒక ఆకర్షణ కేంద్రంగా మారగలదని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. వివిధ రంగాలలో అంతరిక్ష సాంకేతికతల విస్తృత అనువర్తనాలను అన్వేషించాలని స్పేస్ స్టార్టప్‌లను కోరారు. అంతరిక్ష రంగంలో ప్రతిభకు, పెట్టుబడులకు దేశాన్ని ప్రపంచ కేంద్రంగా మార్చాలని అన్నారు. శుక్రవారం నాడు సేవా తీర్థ్ (పీఎం కార్యాలయం)లో 20 స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. ఈ మేరకు భారత అంతరిక్ష రంగం గురించి మోదీ వ్యాఖ్యానించారు. యువ అంతరిక్ష పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. వ్యవసాయం, పశు సంపద నిర్వహణ, పాడి, పర్యావరణం, ప్రజల దైనందిన జీవితాలను ప్రభావితం చేసే ఇతర రంగాలలో అంతరిక్ష సాంకేతికతను ఎలా ఉపయోగించవచ్చో అన్వేషించాలని స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులను కోరారు. స్పేస్ స్టార్టప్‌ల వంటి కొత్త, సవాల్‌తో కూడిన రంగంలోకి ప్రవేశించి రిస్కులు తీసుకున్నందుకు వారిని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని విస్తరించడానికి అంతరిక్ష సంస్థలు, ఇతర రంగాల సంస్థల మధ్య మరింత సహకారం ఉండాలని పిలుపునిచ్చారు. "ప్రపంచం అంతరిక్షం గురించి ఆలోచించినప్పుడు భారత్ వైపు చూసే ఒక ఎకో సిస్టమ్‌ను సృష్టించాలి. ప్రపంచవ్యాప్త ప్రతిభను, కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షించడానికి దేశ అంతరిక్ష రంగం ఒక అయస్కాంతంలా పనిచేయగలదు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించడం పట్ల ప్రభుత్వానికి దార్శనికత ఉంది. ఒక కొత్త రంగాన్ని ముందుండి నడిపించినందుకు స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, ఫౌండర్స్‌కు అభినందనలు. అనేక దేశాలు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టలేకపోతున్నాయి. కొన్ని దేశాలు ఇన్వెస్ట్ చేయడానికి ఇష్టపడటం లేదు. ఇది ప్రపంచ అంతరిక్ష రంగంలో భారతదేశానికి తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఒక అవకాశాన్ని కల్పిస్తోంది. చిన్న వయసు నుంచే పిల్లలలో అంతరిక్షం పట్ల జిజ్ఞాస, ఆసక్తిని



పెంపొందించడానికి అంతరిక్ష సంస్థలు, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ మధ్య మరింత సన్నిహిత సహకారం ఉండాలి. "
భారత అంతరిక్ష రంగ యువ కెరటాలను కలవడం అద్భుతంగా ఉందన్నారు మోదీ. "ఒక కొత్త, సవాల్‌తో కూడిన రంగంలోకి ప్రవేశించి అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించిన యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు వీరు. వారు రిస్కులు తీసుకున్నారు, సంస్కరణల ప్రక్రియను విశ్వసించారు. తమ ప్రయత్నాలలో నిలకడగా ఉన్నారు. దీని కారణంగా గత కొన్నేళ్లుగా అంతరిక్ష రంగంలో భారత్ ఎంతో సాధించింది. స్టార్టప్‌లు తమ పనిపై విశ్లేషణాత్మక ప్రజెంటేషన్లు ఇచ్చాయి. భవిష్యత్ కోసం దేశ సామర్థ్యాలను నిర్మించే క్రమంలో భారత ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని స్పేస్ స్టార్టప్‌లకు హామీ ఇచ్చాను. అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచానికి ఒక బలమైన, వినూత్నమైన, వాణిజ్యపరంగా లాభదాయకమైన నమూనాను అందించగలదు" అని స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో దిగిన ఫొటోను మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**సీఈఓలు, ఫౌండర్స్ ఏమన్నారంటే?**

భారత ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమ వేగంగా సాధిస్తున్న ప్రగతిని స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులు మోదీ వద్ద ప్రముఖంగా ప్రస్తావించారు. దేశ అంతరిక్ష రంగం అభివృద్ధి చేసిన సాంకేతికతలను స్వీకరించడానికి, వినియోగించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి అవకాశం కల్పించడం ఈ పరిశ్రమకు కొత్త అవకాశాలను సృష్టించిందని పేర్కొన్నారు. ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమకు ప్రభుత్వం నుంచి లభించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేశారు.
స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ కాస్మోస్, పిక్సెల్, ధ్రువ స్పేస్, గెలాక్స్‌ఐ, పియర్‌సైట్, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్, దిగంతర, సాట్‌స్యూర్, సుహోరా టెక్నాలజీస్, మనస్తు స్పేస్, ఆస్ట్రోబేస్, టేక్‌మీ2స్పేస్, వ్యోమిక్, కాస్మోసర్వ్ స్పేస్, ఆర్బిట్‌ఎయిడ్ ఏరోస్పేస్, స్కైసర్వ్, సెరెండిపిటీ స్పేస్, వాసర్ ల్యాబ్స్, మిస్ట్‌ఈఓ సంస్థల సీఈఓలు, వ్యవస్థాపకులు ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. వారితో దేశ అంతరిక్ష రంగం గురించి మోదీ సంభాషించారు.

# జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరోసారి తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రస్తుత కుల ఆధారిత రిజర్వేషన్ల విధానానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు జంతర్ మంతర్ వద్దకు చేరుకొని నిరసనలు తెలిపారు. రిజర్వేషన్ వ్యవస్థను సమీక్షించాలని, రిజర్వేషన్లలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఆందోళన కార్యక్రమానికి ఎలాంటి ముందస్తు అనుమతులు లేవని పోలీసులు స్పష్టం చేసినప్పటికీ, పెద్ద ఎత్తున నిరసనకారులు భారీగా తరలివచ్చారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల్ని కాపాడేందుకు ఢిల్లీ పోలీసులు, కేంద్ర పారామిలిటరీ బలగాలు నిరసన ప్రాంతానికి చేరుకొని భద్రతను పర్యవేక్షించాయి. ఈ నిరసన కార్యక్రమానికి అనుమతి నిరాకరిస్తూ ఢిల్లీ పోలీసులు గురువారమే ప్రకటన విడుదల చేశారు. అయినప్పటికీ శుక్రవారం ఉదయం నుంచే చిన్న చిన్న గుంపులుగా ప్రజలు జంతర్ మంతర్ వద్దకు చేరుకోవడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే పరిస్థితి చేయిదాటిపోకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యగా పోలీసులు జంతర్ మంతర్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విస్తృత ప్రచారం జరగడం వల్లే నిరసనకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు 5.6 మిలియన్ల ఫాలోవర్లు ఉన్న ఒక సంస్థకు చెందిన అధికారిక పేజీ ఇన్‌స్టాగ్రామ్‌లో గురువారం రోజు ఒక పోస్టర్‌ను పంచుకుంది. ఆగస్ట్ 21న మధ్యాహ్నం 2 గంటలకు జంతర్ మంతర్ వద్ద జరిగే శాంతియుత నిరసనలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చింది. 'రిజర్వేషన్ హటావో ఆందోళన్' (=వంవతీజుఖఅశీఅ ఝఖుశీ ాాఅంశీశ్రీఖఅ) అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీ ద్వారా ఈ నిరసనకు పిలుపునిచ్చినట్లు తెలిసింది. ఈ పోస్ట్ బాగా వైరల్ కావడంతో ఉదయం నుంచే జనం గుంపులు గుంపులుగా జంతర్ మంతర్ దగ్గరికి రావడం ప్రారంభించారు. ఇటీవల 'కాక్రోచ్ జనతా పార్టీ' నిరసన విధానాల్ని అనుసరిస్తూనే ఈ వేదిక కూడా వేగంగా ప్రసిద్ధి చెందింది. ఈ పేజీ ద్వారానే రిజర్వేషన్ వ్యవస్థకు వ్యతిరేకంగా నిరసనలకు పిలుపునివ్వడంతో, పోలీసులు అప్రమత్తమై జంతర్ మంతర్ వద్ద భద్రతను



పటిష్టం చేశారు.

**సోషల్ మీడియా ప్రచారంపై పోలీసుల తీవ్ర హెచ్చరికలు**

ఆగస్ట్ 21న జంతర్ మంతర్ వద్ద రిజర్వేషన్ల సంస్కరణలపై నిరసన తెలిపేందుకు అనుమతి లభించిందంటూ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న వార్తలు, వీడియోలు అబద్ధమని, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. ఢిల్లీ జిల్లా పరిధిలో భారతీయ నాగరిక్ సురక్ష సంహితలోని (దీచీూా) సెక్షన్ 163 (గతంలో సెక్షన్ 144 జతీూజ) ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, నిరసన ర్యాలీలు, ఊరేగింపులు, ప్రదర్శనలు నిర్వహించడాన్ని పూర్తిగా నిషేధించారు. ఇదే సమయంలో ఫేక్ న్యూస్‌ను, తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయడం, ప్రచారం చేయడం లేదా నమ్మడం చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫేక్ న్యూస్ సృష్టించే వారిపై లేదా దాన్ని వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**నిరసనలకు కేంద్రంగా జంతర్ మంతర్!**

ఢిల్లీ జంతర్ మంతర్ ఇటీవల ఎక్కువగా వార్తల్లో నిలిచింది. నీట్– యూజీ పేపర్ లీకేజీ ఆరోపణలు, అవకతవకలకు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ (జపీూ) ఇక్కడే నిరసనల్ని ప్రారంభించింది. విద్యార్థుల పోరాటానికి లద్దాఖ్‌కు చెందిన ఇంజినీర్, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ జంతర్ మంతర్ వద్ద జూన్ 28న ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపట్టారు. అక్కడి నుంచే జులై 20న చేపట్టిన పార్లమెంట్ మార్చ్ ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రభుత్వం ఆ తర్వాత లిఖితపూర్వక హామీలివ్వడంతో జులై 23న వాంగ్‌చుక్ దీక్ష విరమించారు. తర్వాత జులై 25న ధర్మంద్ర ప్రధాన్ కూడా రాజీనామా చేశారు. ఆ తర్వాతే జంతర్ మంతర్ వద్ద చాలా రోజుల తర్వాత జనసందోహం తగ్గింది. మళ్లీ ఇప్పుడు అక్కడికి భారీగా ప్రజలు తరలిరావడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి.

## సిద్ధాంతాల ఆధారంగానే పదవులు

**న్యూఢిల్లీ :** భారత రాజకీయాల్లో వారసత్వం, కుటుంబ నేపథ్యం అనేది నాయకత్వ అర్హతగా మారిన తరుణంలో, భారతీయ జనతా పార్టీ మాత్రం కింది స్థాయి కార్యకర్త నుంచి అగ్ర నాయకుడిగా ఎదిగే సిద్ధాంతానికే మొగ్గు చూపుతోంది. ఇటీవల ప్రకటించిన పార్టీ కొత్త జాతీయ కార్యవర్గంలో సైతం ఈ తరహా క్యాడర్–బేస్డ్ లీడర్‌షిప్‌కే అధిష్ఠానం పెద్దపీట వేసింది. కేవలం ఒక పొలిటికల్ ప్యాషన్ , క్రమశిక్షణ, భావజాలం పట్ల అంకితభావంతో పనిచేసే సాధారణ కార్యకర్తకు కూడా నంబర్–1 స్థానాన్ని అధిష్టించే అవకాశం కల్పించడమే తమ శ్రేణుల బలం అని బీజేపీ మరోసారి రుజువు చేసింది. ఈ గ్రాస్‌రూట్ మోడల్ కు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీనే అతిపెద్ద ఉదాహరణ. గుజరాత్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌గా, సాదాసీదా కార్యకర్తగా ప్రయాణం ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఎదిగిన విధానం బీజేపీ సిద్ధాంతానికి నిలువెత్తు సాక్ష్యం. తాజాగా పార్టీ అత్యున్నత అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన నితిన్ నబీన్ ప్రయాణం కూడా ఇందుకు భిన్నమైనది కాదు. యువజన మోర్చా స్థాయి నుంచి సుదీర్ఘకాలం పాటు క్షేత్రస్థాయిలో చెమటోడ్చి, కష్టపడి పనిచేసిన నైపుణ్యాన్ని గుర్తించే పార్టీ జాతీయ నాయకత్వ పగ్గాలను ఆయనకు అప్పగించింది. కొత్త జాతీయ కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా ఎంపికైన రామ్ మాధవ్ , ఆల్ సెల్స్ కో కన్వీనర్‌గా స్థానం పొందిన విష్ణువర్ధన్ రెడ్డి వంటి నేతల ప్రయాణం ఆర్‌ఎస్‌ఎస్, ఏబీవీపీల పునాదుల మీదే సాగింది. రామ్ మాధవ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో క్షేత్రస్థాయి స్వయంసేవక్‌గా పొలిటికల్ డిప్లొమసీని, సిద్ధాంత పటిష్టతను నేర్చుకుని బీజేపీ జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారారు. అలాగే ఏపీకి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థి విభాగమైన ఏబీవీపీ ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఎన్నో పోరాటాలు చేసి ఈ స్థాయికి చేరుకున్నారు. ఇవి కేవలం ఉద్యోగ బాధ్యతలు కావు, సిద్ధాంతం పట్ల ఉండే 'ప్యాషన్'. అధికార మార్పిడి , పదవుల పంపకంలో వారసత్వ రాజకీయాల ను పూర్తిగా పక్కనపెట్టడం బీజేపీకి సంస్థాగతంగా కొన్ని ప్రధాన ప్రయోజనాలను తెచ్చిపెడుతోంది. ఏ మూలన ఉన్న సాధారణ శ్రేణి నేతలకైనా, నేను కూడా రేపు జాతీయ స్థాయి నేతను కాగలను అనే ఆశ, ఉత్సాహం నిరంతరం పని చేసేలా ప్రేరేపిస్తాయి. పక్షపాతం లేకుండా పనితీరు, ఫలితాలే ప్రాతిపదికగా ప్రమోషన్లు ఇవ్వడం వల్ల పార్టీ నడిపించే వ్యూహకర్తలకు క్షేత్రస్థాయి సమర్థత దక్కుతుంది. ప్రత్యర్థి పార్టీలలో నడుస్తున్న కుటుంబ పాలన ను నిలదీసే నైతిక బలం ఒక్క బీజేపీకే సాధ్యమవుతుంది. ఈ గ్రాస్‌రూట్ నాయకత్వ నమూనాలో కొన్ని అంతర్గత సవాళ్లు కూడా లేకపోలేదు. క్షేత్రస్థాయి నుంచి కష్టపడి వచ్చిన నేతలకు సిద్ధాంతపరమైన నిబద్ధత ఉన్నప్పటికీ, ఎన్నికల సమయంలో విభిన్న సామాజిక సమీకరణాలను, గ్లామరస్ పాపులిజమ్‌ను తట్టుకుని ఓట్లుగా మలచడం ఒక్కోసారి క్లిష్టంగా మారుతుంది. అంతేకాకుండా ఇతర పార్టీల నుంచి వచ్చే మాస్ లీడర్లకు, కింది స్థాయి నుంచి ఎదిగిన ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న 'ఆర్గనైజేషనల్' నేతలకు మధ్య సమన్వయం కుదర్చడం జాతీయ నాయకత్వానికి పెద్ద సవాలుగా మారుతుంటుంది.

## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ..




దేశంలో స్వైన్ ఫ్లూ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలు పటిష్ఠంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఢిల్లీతో పాటు ఇతర ప్రధాన ప్రాంతాల్లోని ఆసుపత్రులలో బెడ్ల లభ్యత, ఐసోలేషన్ వార్డుల ఏర్పాటుతో పాటు అవసరమైన మందులు, టీకాల లభ్యతపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, హెల్త్ సెక్రటరీలతో కూడిన బృందానికి నిరంతరం కేసులను పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ముందస్తుగా గుర్తించడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం.. ప్రజల్లో పరిశుభ్రత, అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల జిల్లాల్లో కూడా అవసరమైన ఫ్లూ నిరోధక మందుల కొరత లేకుండా చూడాలని అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖలను కోరారు.

## పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్ద రాహుల్ గాంధీ మెరుపు ధర్నా





ఢిల్లీలోని పార్లమెంట్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థి సాహిల్ లోచబ్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆయన, విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసే వరకు అక్కడి నుంచి కదిలేది లేదంటూ పోలీస్ స్టేషన్ వద్దే బైఠాయించారు. రాహుల్ గాంధీ నిరసనకు దిగడంతో అప్రమత్తమైన పోలీసులు పార్లమెంట్ పోలీస్ స్టేషన్ వెలుపల భారీగా బలగాలను మోహరించారు. పరిస్థితి అదుపు తప్పకుండా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందిని కూడా రంగంలోకి దించారు. గత నెల జులై 20న జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టిన సమయంలో పోలీసులు పెల్లెట్ గన్స్‌తో కాల్పులు జరిపారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఘటనలో సాహిల్?కు పెల్లెట్లు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయని, ఒక కంటి చూపు ప్రమాదంలో పడిందని రాహుల్ పేర్కొన్నారు. గాయపడిన సాహిల్‌కు ఢిల్లీలోని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో శస్త్రచికిత్స జరిగినట్లు తెలిపారు. దాంతో సాహిల్ లోచబ్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదును తీసుకుని రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఢిల్లీ స్థానిక డీసీపీతో కూడా ఆయన చర్చలు జరిపారు. అయినప్పటికీ కేసు నమోదు కాకపోవడంతో పోలీస్ స్టేషన్ వద్దే నిరసనకు దిగారు.
"జులై 20న, జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సాహిల్‌పై పోలీసులు పెల్లెట్ గన్‌తో దాడి చేశారు. పెల్లెట్ల వల్ల తీవ్రంగా గాయపడిన సాహిల్ ఒక కంటి చూపు ఇప్పుడు ప్రమాదంలో ఉంది. శాంతియుత నిరసనపై ఇటువంటి క్రూరత్వం చట్టవిరుద్ధం మాత్రమే కాదు. ఇది ఒక తీవ్రమైన నేరం. ఈ దురాగతానికి హోం మంత్రి అమిత్ షా విద్యార్థులకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ప్రధానమంత్రి కూడా వారికి క్షమాపణ చెప్పలేదు." అలాగే ఇప్పుడు, సాహిల్ న్యాయం కోసం ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలనుకుంటే, దానికి కూడా అనుమతించడం లేదని రాహుల్? అన్నారు. ఈ విధంగా రాజ్యాంగాన్ని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. "అమిత్ షా, మీరు న్యాయానికి ఎందుకంత భయపడుతున్నారు ఈ భయం మీరు మీ నేరాన్ని అంగీకరిస్తున్నారని చూపిస్తోంది" అని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. సాహిల్?కు, అతడి లాంటి ప్రతి విద్యార్థి బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన ఉద్ఘాటించారు.

**కాంగ్రెస్ నేతల మద్దతు**

రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించిన విషయం తెలియడంతో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు సీనియర్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని రాహుల్‌కు మద్దతు తెలిపారు. పోలీసుల తీరుపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదుపై స్పష్టత వచ్చే వరకు తమ నిరసన కొనసాగుతుందని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ, ఎఫ్ఐఆర్ నమోదు అయ్యే వరకు రాహుల్ గాంధీ నిరసనలోనే కూర్చున్నారని, ఆయనకు మద్దతుగా తాము అక్కడికి వచ్చినట్లు చెప్పారు. ఈ పోరాటంలో రాహుల్ విజయం సాధిస్తారన్న నమ్మకం ఆయనకు ఉందన్నారు.

**'మీరు చట్టాన్నీ గౌరవించరా?'**

ఇదిలా ఉండగా, బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ అరాచక రాజకీయాలు చేయడం చాలా దురదృష్టకరం. ప్రస్తుతం ఆయన ఎలాంటి అనుమతి, ముందస్తు సమాచారం లేకుండా పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నాకు కూర్చున్నారు. ఆయన ప్రస్తావిస్తున్న ఘటనపై ఇప్పటికే ఒక ఎఫ్ఐఆర్ నమోదైందని, దానిపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు ఆయనకు తెలియజేశారు. దీనిపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రాహుల్ గాంధీ, మీరు ఏ చట్టాన్నీ గౌరవించరా? జాతీయ గీతం వందేమాతరంపై కాంగ్రెస్ వైఖరి కారణం గానే ఇప్పుడు ఆ పార్టీ ఇరుక్కుపోయిందని మేము అనుమానిస్తున్నాం, ఆరోపిస్తున్నాం. రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ఇప్పుడు చేస్తున్న దానిని మేము ఖండిస్తున్నాం" అని అన్నారు.

**ఆగస్టు 14న ఫిర్యాదు**

కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, సాహిల్ లోచబ్ ఆగస్టు 14న తన న్యాయవాదులతో కలిసి ఢిల్లీ పోలీసులను ఆశ్రయించారు. పెల్లెట్ గన్ ఘటనపై లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. అయితే పోలీసులు ఐవో నంబర్ లేదా ఫిర్యాదు స్వీకరణకు సంబంధించిన రసీదు ఇవ్వలేదని పార్టీ వర్గాలు ఆరోపించాయి. ఆగస్టు 17న కూడా ఈ విషయంపై ఈమెయిల్, ఫోన్ ద్వారా పోలీసులను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన రాలేదని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. దీంతో సాహిల్ రాహుల్ గాంధీ సహాయం కోరినట్లు పేర్కొన్నాయి. అనంతరం బాధితుడితో కలిసి రాహుల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించాయి.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# పార్టీకి తలనొప్పిగా మారిన వారిని పదవుల నుంచి తప్పించాలి

-మొదటిపేజీ తరువాయి

ఖండించాలని డిమాండ్ చేశారు. ఏదైనా సమస్య ఉంటే సీఎల్పీ సమావేశం, పీసీసీ సమావేశంలో మాట్లాడాలని సూచించారు. సీఎంపై ఎవరు తప్పుడు ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సొంత పార్టీలో ఉండే నేతలు, సీఎం నిర్ణయాన్ని తప్పుపట్టడం సరికాదని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎల్పీలో మంత్రి కొండా సురేఖ వివాదంపై నిర్వహించిన ప్రెస్‌మీట్?లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్?లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్? రెడ్డి, మనోహర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మధుసూదన్? రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కూచుకుళ్ల రాకేశ్ రెడ్డి, బాలు నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, వంశీ కృష్ణ, వీర్లపల్లి శంకర్, వెడ్మ బొజ్జు, బత్తుల లక్ష్మారెడ్డి, మందుల సామేల్, కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు.

### ప్రతిపక్షాలకు బలం ఇచ్చినట్లే

సీఎం రేవంత్ రెడ్డికి సొంత పార్టీ నేతలు అండగా ఉండాలని అంతేకాని, విమర్శించడం సరికాదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. చెట్టు కింద ఉండి చెట్టుకొమ్మనే నరుక్కొనే వైఖరి సరికాదన్నారు. కొండా సుస్మిత వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు బలం ఇచ్చినట్లు అవుతుందన్నారు. సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని మంత్రి కొండా సురేఖ చెప్పడం ఆమోద యోగ్యం కాదని, సుస్మిత వ్యాఖ్యలతో సంబంధం లేకుంటే కొండా సురేఖ ఖండించాలని డిమాండ్? చేశారు.

మంత్రి కుమార్తె వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం మూల్యం చెల్లిస్తుంటే, మీరు మాత్రం ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. వారి భాష ప్రతిసారీ పార్టీకి తలనొప్పిగా మారుతుందని, కొండా సురేఖ గతంలోనూ నోరుజారి పార్టీకి ఇబ్బంది తెచ్చారని గుర్తు చేశారు. ఇలా మాట్లాడే వారిపై ఏఐసీసీ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు.

### రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడ్డారు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. సీఎంపై అనవసర ఆరోపణలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీకి తలనొప్పిగా మారిన వ్యక్తులను పదవుల నుంచి తప్పించాలని కోరారు. బజారుకు వచ్చి మాట్లాడటం కాంగ్రెస్ సంస్కృతి కాదని మండిపడ్డారు. సీఎంకు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.




సుస్మిత వ్యాఖ్యలను గ్రామీణ స్థాయి కార్యకర్తలు కూడా అసహ్యించుకుంటున్నారని ధ్వజమెత్తారు. సీఎంను బలహీనపరచాలనే ప్రతిపక్షాల కుట్రను వీరు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం, ప్రభుత్వాన్ని బలహీనపరిచే వారిపై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి వాళు ఎన్ని కుట్రలు చేసినా, ప్రజలు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని స్పష్టం చేశారు.

ప్రజల్లో రేవంత్‌రెడ్డికి బలం ఉన్నంత వరకు ఎవరూ ఏం చేయలేరని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డిని విమర్శించిన వారికి షోకాజ్ నోటీసు ఇచ్చి సరిపెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లో కొండా సురేఖ భాగం, మరి ఆ నిర్ణయాలను ఆమె కుమార్తెనే విమర్శిస్తుంటే ఖండించరా అని నేతలు ప్రశ్నించారు.

### విచ్చలవిడిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోం

ప్రతిపక్షాలకు అస్త్రాలు అందించేలా కొండా సుస్మిత వ్యాఖ్యలు సరికాదని వరంగల్? పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. విచ్చలవిడిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నాలుగు పార్టీలు తిరిగొచ్చినోళ్లు ఒరిజినల్ కాంగ్రెస్ అంటున్నారని ఎద్దేవా చేశారు. వారు ఏ పార్టీలో సక్రమంగా లేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్‌లోకి వెళ్లి మళ్లీ కాంగ్రెస్‌కు వచ్చారని గుర్తుచేశారు. సీఎంను తామే చేశాం అని తుపాకీ రాముడిలా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎంపీ ఎన్నికల్లో వరంగల్‌లో 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ వచ్చిందని, ఒక్క సురేఖ నియోజకవర్గంలోనే కాంగ్రెస్‌కు మెజార్టీ రాలేదని అన్నారు. తమ పార్టీలోనే కొందరు గుంటనక్కలు ఉండి వీళ్లను నడిపిస్తున్నారన్న ఆయన మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తప్పించాలని డిమాండ్ చేశారు.

### అటవీశాఖ మంత్రిగా ఎన్ని సమీక్షలు చేశారు

కొండా సుస్మిత మాటలు ఆమెవి కాదని అవి కొండా సురేఖ మాటలేనని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు విమర్శించారు. సుస్మిత ఇలాంటి మాటలు మాట్లాడటం ఇదే తొలిసారి కాదన్న ఆయన కాంగ్రెస్‌లోనే ఉంటూ పార్టీనే ఖతం చేయాలని చూడటం సరికాదని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డిల మాటలు కూడా సరికాదని చెప్పారు. అటవీశాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ తన శాఖపై ఎన్ని రివ్యూలు చేశారని ప్రశ్నించారు. పార్టీలో ఎవరు తప్పు చేసినా ఏఐసీసీ చర్యలు తీసుకోవాలని, బహిరంగంగా మాట్లాడే వారిపై చర్యలు తీసుకోకుంటే పార్టీ నష్టపోతుందని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి మాట్లాడిన మాటలూ సరికాదన్న ఆయన అనవసరంగా మాట్లాడే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హస్తం గుర్తుపై గెలిచి హస్తాన్ని నరుకుతాం అంటే చూస్తూ ఊరుకోమని తేల్చి చెప్పారు.

మరోవైపు ఈ వ్యవహారంపై స్పందించేందుకు మంత్రి కొండా సురేఖ నిరాకరించారు. తాను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ కమిటీకి చెప్పానని, ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలు ఏమీ లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత మాట్లాడతానని, ఇప్పుడు మీడియాతో మాట్లాడేం లేదని స్పష్టం చేశారు.

## 22 ఏ శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

# చిక్కుముడులు పరిష్కారం అయ్యేనా

**హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతున్న 22ఎ నిషేధిత భూముల వివాదానికి శాశ్వత ముగింపు పలికేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. నిషేధిత భూముల వివాదం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారానికి దారి తీసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విమర్శల దాడి తీవ్రం చేశాయి. బీఆర్ఎస్ సీనియ్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. ప్రైవేటు వ్యక్తుల వద్ద నుంచి భారీ సెటిల్మెంట్‌లు, 30 శాతం కమిషన్లు, వసూలు చేయడానికే ఉద్దేశపూర్వకంగా ఈ ప్రైవేటు భూములను 22ఎ జాబితాలోకి నెట్టేసి కృత్రిమ సమస్యలను సృష్టించారని ఆరోపించారు. దీనికి బాధ్యత వహించి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో జోక్యం చేసుకున్న పెద్దలు ఎవరో తేల్చాలని అన్నారు. మరోవైపు బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి కూడా ఈ అంశంపై ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన భూలావాదేవీలు, నిషేధిత భూముల జాబితా మార్పుల వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, దీనిపై తక్షణమే సమగ్ర శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తన వద్ద ఉన్న పక్కా ఆధారాలతో తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఎటు చూసినా లక్షలాది మంది సామాన్యుల జీవితాలతో ముడిపడి ఉన్న ఈ భూవివాదాన్ని పరిష్కరించడం ద్వారా అటు ప్రజలకు భరోసా ఇవ్వడంతోపాటు, ఇటు విపక్షాల విమర్శల దాడికి కూడా అడ్డుకట్ట వేయాలని రేవంత్ రెడ్డి సర్కారు యోచిస్తోంది. 2025 డిసెంబర్‌లో రూపొందించిన నూతన నిషేధిత జాబితాపై సర్వత్రా అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేథ్యంలో, ఆ వివాదాస్పద కొత్త జాబితాను పూర్తిగా పక్కన పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ తలనొప్పుల నుంచి బయటపడటానికి 2023 డిసెంబర్ కంటే ముందు అమలులో ఉన్న పాత నిషేధిత జాబితాకే పరిమితం కావడం అత్యుత్తమ మార్గమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల ఉన్నతాధికారులు గట్టిగా యోచిస్తున్నారు. ప్రభుత్వం నిబంధనలు, క్రమబద్ధీకరణ జీవోలను సైతం బేఖాతరు చేస్తూ రెవెన్యూ యంత్రాంగం తయారు చేసిన కొత్త జాబితా వల్ల లక్షలాది మంది సామాన్య కొనుగోలుదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులపాలవుతన్నారని తేలడంతో సర్కారు ఈ దిశగా కసరత్తు వేగవంతం చేసింది. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతాధికారులతో నిర్వహించిన అత్యవసర టెలికాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పక్కా ఆధారాలు ఉన్న భూములకు వెంటనే రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. నిషేధిత జాబితా అనేది దేవాదాయ, వక్ఫ్ ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న సీలింగ్ భూములు, కోర్టు అటాచ్మెంట్లు, పన్ను ఎగవేతల కింద ఉన్న స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు ఉద్దేశించిన రక్షణ కవచం. 2007వ సంవత్సరం వరకు ఈ



నిషేధిత భూములు అనే అంశంపై పెద్దగా చర్చలు జరిగేవి కావు. అప్పట్లో కేవలం 13. 82 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు, 7.21లక్షల ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాలు, 41. 74 లక్షల ఎకరాల అటవీ భూములు, దేవాదాయ శాఖ పరిధిలోని 74, 128 ఎకరాలు, వక్ఫ్ బోర్డుకు చెందిన 45, 564 ఎకరాలు మాత్రమే ఈ జాబితాలో ఉండేవి. కానీ కాలక్రమేణా పరిధి అడ్డూఅదుపూ లేకుండా విస్తరిస్తూ పోయింది. 2007 నుంచి 2017 మధ్య కాలంలో రాష్ట్రంలో ఉన్న మొత్తం భూముల్లో సుమారు 10 శాతం మాత్రమే 22 ఏ కింద ఉండగా, నేడు అది ఏకంగా 30 నుంచి 40 శాతానికి చేరిందనే విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ముఖ్యంగా 2025 డిసెంబరులో అనాలోచితంగా రూపొందించిన కొత్త జాబితాలో దశాబ్దాలుగా రైతుల సాగులో ఉన్న వ్యవసాయ భూములు, ఔటర్ రింగ్ రోడ్డు లోపల నిర్మించిన బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు, సామాన్యులు కొనుగోలు చేసిన ఓపెన్ ప్లాట్లను కూడా నిషేధిత జాబితాలోకి నెట్టేయడం పెను దుమారానికి దారి తీసింది. కొత్తగా చేర్చిన ప్రైవేటు ఆస్తుల వల్ల రిజిస్ట్రేషన్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయి రియల్ ఎస్టేట్ రంగానికి కోలుకోలేని దెబ్బ తగిలింది. ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న అభ్యంతరాల వల్ల ఈ వారంలోనే వివాదాస్పద కొత్త జాబితాను రద్దు చేసి, 2023 డిసెంబర్ నాటి పాత జాబితా ప్రాతిపదికన మాత్రమే లావాదేవీలు జరపాలని ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. పాత రికార్డుల ప్రకారమే ముందుకు వెళ్లడం వల్ల ప్రస్తుతం తలెత్తిన అనేక వివాదాలు తక్షణమే సమసిపోతాయని అధికారులు గట్టిగా నమ్ముతున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జారీ చేసిన తాజా ఆదేశాల మేరకు పలు ప్రాంతాల్లో సబ్‌రిజిస్ట్రార్‌లు స్వయంగా చొరవ తీసుకుని బాధితులకు ఫోన్‌ల ద్వారా సమాచారం అందిస్తూ రిజిస్ట్రేషన్లు వేగవంతం చేస్తున్నారు. బాలానగర్ పరిధిలోని సర్వే నంబర్‌లో 101/1, 102/2, 102, 108, 109, 112, 81లలో సుమారు 3 వేల చదరపు మీటర్ల స్థలంపై ఉన్న 22ఎ నిషేధాన్ని అధికారులు అధికారి కంగా తొలగించారు. ఈ సర్వే నంబర్లు పరిధిలోని భూ యజ మానులు ఇప్పుడు ఎలాంటి అడ్డంకులు లేకుండా తమ ఆస్తుల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని సబ్‌రిజిస్ట్రార్ ప్రకటించారు. పోచారం గ్రామంలోని సర్వే నెంబర్ 50లో ఉన్న స్థలాన్ని గత డిసెంబర్‌లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు భూమిగా చూపిస్తూ పొరపాటున 22ఎ నిషేధిత జాబితాలో చేర్చారు. దీని వల్ల అక్కడి కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల జిల్లా కలెక్టర్ నుంచి స్పష్టమైన క్లియరెన్స్ రావడంతో అక్కడ తిరిగి రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభించారు. కూకట్‌పల్లి పరిధిలోని అడ్డగుట్ట సొసైటీలో ఉన్న సుమారు 300 ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి ప్రభుత్వం విజయవంతంగా తొలగించింది. ఈ సొసైటీకి చెందిన లబ్ధిదారులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్‌ను సంస్కరించడానికి ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో అసలు ఏ కేటగిరి కింద ఎంత భూమి 22ఎ పరిధిలో ఉందో సమగ్ర నివేదిక ఇవ్వాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్‌ను ధరణి కమిటీ కోరింది. అయితే సీసీఎల్ఏ నుంచి ధరణి కమిటీకి ఎలాంటి స్పష్టమైన నివేదికలు అందలేదు. నిషేధిత జాబితా రూపకల్పనలో ఎంతటి గందరగోళం, లోపాలు ఉన్నాయో ఈ ఉదంతం స్పష్టం చేస్తోంది.

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు రండి

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి బృందం సందర్శించింది. తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య అవకాశాలు రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు కల్పించే అంశాలపై ప్రముఖ విద్యావేత్తలతో చర్చించారు. వర్సిటీ పరిధిలోని బ్లావాట్‌నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ మాయా ట్యూడర్, బెలియోల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్?తో పాటు హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలు, చర్యలను వివరించారు.

### విద్యా, పరిశోధన అవకాశాలపై చర్చ

ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు, ప్రత్యేక పరిశోధన సామర్థ్యాలు, విస్తృతమైన విద్యా వ్యవస్థను హైదరాబాద్‌కు తీసుకురావాలని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్యా, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానం ప్రకారం తెలంగాణలో విదేశీ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అవకాశాలు, ప్రయోజనాలపై సీఎం సలహాదారు రామకృష్ణారావు ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ప్రొఫెసర్లు మాయా ట్యూడర్, ఫైసల్ దేవ్జీ సానుకూలంగా స్పందించారని సీఎంవో కార్యాలయం తెలిపింది. రాష్ట్ర యువత, ఉద్యోగ నిపుణులతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో భాగస్వామ్యానికి ఉన్న పలు అవకాశాలను చర్చించారు.

### తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు రండి

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులను తెలంగాణ బృందం ఆహ్వానించింది. అనంతరం ఇందిరాగాంధీ విద్యాభ్యాసం చేసిన సోమర్‌విల్ కాలేజీకి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి 2002లో సోనియా గాంధీ బహూకరించిన ఇందిరాగాంధీ చిత్రపటాన్ని సందర్శించారు. లండన్‌లో జీఎంఆర్ గ్రూప్ నిర్వహిస్తున్న యుటిలిటా బౌల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందర్శించారు. జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంథితో కలిసి అక్కడి గోల్ఫ్ కోర్స్‌తో పాటు వివిధ క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, హోటల్‌ను సీఎం పరిశీలించారు.

తెలంగాణలో ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి జీఎంఆర్ ప్రతినిధులు, సంస్థ గ్లోబల్ స్పోర్ట్స్ యూనిట్‌తో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి, ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించారు. ఎమిరేట్స్ స్టేడియంలో ఆర్సెనల్, కోవెంట్రీ మధ్య ఈపీఎల్ మ్యాచ్‌ను సీఎం వీక్షించారు. ఇవాళ లండన్‌లోని మరో ప్రఖ్యాత యూనివర్సిటీ కేంబ్రిడ్జి బృందంతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్‌లోని సెనేట్ హౌస్ లండన్ బిజినెస్ స్కూల్?కు కూడా వెళ్లనున్నారు. అమెరికా పర్యటన రద్దయినందున రేపు లండన్ నుంచి హైదరాబాద్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బయలుదేరనున్నారు.

## గీత దాటితే మోతే..?

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణా కాంగ్రెస్‌లో పరిణామాలు కూడా ఆ ఇజాన్నే ఎస్టాబ్లిష్ చేస్తున్నాయా? గాంధీభవన్‌లో ఆ చప్పుళ్లను చల్లార్చడానికి పీసీసీ దగ్గర కొత్త మంత్రం ఏదైనా ఉందా? చూద్దాం.. 'నా కూతురి కామెంట్లు పూర్తిగా ఆమె వ్యక్తిగతం. ఒకరి అభిప్రాయాలకు మరొకరు బాధ్యత వహించాలంటే, అది సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధం కాదా? అయినా, పార్టీ నాయకత్వంపై నాకు పూర్తి గౌరవం ఉంది, దయచేసి నోటీసును ఉపసంహరించుకోండి.. ఇట్లు మీ విధేయురాలు!' కూతురు సుష్మిత చేసిన కామెంట్లపై మంత్రి కొండా సురేఖ క్రమశిక్షణా కమిటీకి రాసిచ్చిన సంజాయిషీ సారాంశం ఇది. సుతిమెత్తగా వెన్న రాసినట్టే ఉంది తప్ప, ఒక ఫైర్‌బ్రాండ్ లీడర్ నుంచి వచ్చిన రియాక్షన్‌లా లేదు. ఎందుకంటే, 'అయితే ఏంటి' అనే స్టయిల్‌లో తిరగబడే వాయిస్ కొండా సురేఖది. ఒక్క ఓరుగల్లు జిల్లాలోనే కాదు, స్టేట్‌వైడ్ ఫైర్‌బ్రాండ్‌గా పేరున్న కొండా ఫ్యామిలీ.. డిసిప్లినరీ కమిటీ ఎదుట చాలాసార్లు నిలబడాల్సి వచ్చింది. కానీ, ఇలా స్లో అండ్ స్టడీ నేచర్‌ని ఎప్పుడూ చూసింది లేదు. అందుకే, సుష్మిత ఎపిసోడ్‌లో కొండా నుంచి వచ్చిన రియాక్షన్‌పై పార్టీ లోపలా బైటా పెద్ద చర్చే జరుగుతోంది. మీరు మారిపోయారు సార్.. అని అదేదో సినిమాలో డైలాగుని గుర్తు చేసుకుంటున్నారు లీడర్లు. కొండా సురేఖ నిజంగానే మారిపోయారా లేక మారిపోవాల్సి వచ్చిందా? నాటోల్నీ కొండా కుటుంబం, తెలంగాణ కాంగ్రెస్ మొత్తమ్మీద ఏదో మార్పయితే కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఎందుకు? రెబల్స్ విషయంలో గాంధీభవన్‌లో ఏదైనా కొత్త ఫార్ములా వర్కవుట్ చేస్తోందా? ఇది తిరుగుబాటుకే తిరుగుబాటు. అసమ్మతిపైకే పోటెత్తిన అసమ్మతి. అవును, మైనస్ ఇంటూ మైనస్ ప్లస్ ఐనట్టు కొత్తరకం మేథమేటిక్స్...

## గత రికార్డులు బ్రేక్

-మొదటిపేజీ తరువాయి

బిడ్డింగ్ ప్రారంభమైంది. కనీసం కోటి రూపాయలు అధికంగా బిడ్డింగ్ వేయాల్సి ఉండటంతో పలు సంస్థలు పోటీపడి మరి బిడ్డింగ్ దాఖలు చేశాయి. చివరికి ఎంఎస్?ఎన్? రియాల్టీ కంపెనీ రూ.264 కోట్లు అధికంగా బిడ్డింగ్ దాఖలు చేయడంతో ఆ కంపెనీని టీజీఐఐసీ అధికారులు ఎంపిక చేశారు. దీంతో టీజీఐఐసీకి రూ.1381 కోట్లు ఆదాయం సమకూరినట్లయింది. ఐటీ కారిడార్ కావడంతో ఆ ప్రాంతంలో భూమికి ఎంతో విలువ ఉంది. ఇప్పటికే పలు బహుళ అంతస్థుల భవనాల్లో అంతర్జాతీయ కంపెనీల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. జీసీసీ, ఐటీ కంపెనీలు, ఇతర కార్పొరేట్ కార్యాలయాలు పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయి.

### ఇక్కడ భూములకు భారీ డిమాండ్‌కు కారణమిదే

రాయదుర్గం ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలుండటంతో బహుళజాతి కంపెనీలు కార్యాలయాల ఏర్పాటు కోసం లీజు, లేదా అద్దెకు తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. బెంగళూరు, పుణె, ముంబయి, దిల్లీతో పోలిస్తే కాస్ట్ ఆఫ్ లివింగ్ తక్కువగా ఉండటం, మానవ వనరుల లభ్యత ఎక్కువగా ఉండటంతో జీసీసీలు, డేటా సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. దీంతో స్థిరాస్తి సంస్థలు విశాలమైన స్థలాలు కొనుగోలు చేసి భారీ ఆకాశహర్మ్యాలను నిర్మించి లీజుకు ఇస్తున్నాయి. టీజీఐఐసీ వేలం వేసే భూములకు సంబంధించి వివాదాలు ఉండవనే ఉద్దేశంతో స్థిరాస్తి సంస్థలు విలువైన భూములను దక్కించుకోవడానికి పోటీ పడుతున్నాయి. దీంతో ఎకరం ధర గత రికార్డు బద్దలుకొట్టి రూ.264 కోట్ల పలికింది.

## నాసిక్, సూరత్ తర్వాత రంగారెడ్డి..

**హైదరాబాద్ :** ఆర్థికంగా వేగంగా ఎదుగుతున్న ప్రాంతాల్లో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చోటు దక్కింది. జైపూర్, నాసిక్, సూరత్, ముర్షిదాబాద్‌తో పాటు రంగారెడ్డి తన ఆర్థిక ప్రాధాన్యాన్ని పెంచుకుంటున్నట్లు 'డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్' తాజా నివేదిక వెల్లడించింది. దేశ ఆర్థిక వృద్ధి ఇక సంప్రదాయ మెట్రో నగరాలకే పరిమితం కాకుండా కొత్త ప్రాంతాలకు విస్తరిస్తోందని తెలిపింది.'డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ సిటీ వైటాలిటీ ఇండెక్స్' ప్రకారం దేశంలో అత్యంత ఆర్థికంగా కీలకమైన మెట్రో నగరంగా పుణె నిలిచింది. ఐటీ సేవలు, అధునాతన తయారీ, ఆటోమొబైల్, విద్య, ఆవిష్కరణ ఆధారిత కార్యకలాపాలు పుణెకు కలిసొచ్చాయి. అహ్మదాబాద్ రెండో స్థానంలో నిలిచింది. మెట్రో నగరాల్లో ఆర్థిక వృద్ధి వేగం విషయంలో కోల్‌కతా ముందుంది.ఏప్రిల్-జూన్ 2026 కాలానికి రూపొందించిన సూచీలో దేశవ్యాప్తంగా 800కుపైగా జిల్లాలను పరిశీలించారు. ఉపగ్రహ ఆధారిత భౌగోళిక పరిశీలన డేటాతో పాటు ఆర్థిక సూచీలను ఇందుకు ఉపయోగించారు. అభివృద్ధి చెందుతున్న నగరాల జాబితాలో సౌత్ 24 పరగణాస్ అగ్రస్థానంలో నిలిచింది. నార్త్ 24 పరగణాస్, థానే తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జైపుర్, నాసిక్, సూరత్, ముర్షిదాబాద్, రంగారెడ్డి ప్రాంతాలు కూడా తమ ఆర్థిక ప్రాధాన్యాన్ని పెంచుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. గత దశాబ్దంలో దిమాపూర్, పంచమహల్స్, ఆనంద్, అయోధ్య, రాంపుర్, బస్తీ, షామ్లీ, బౌధ్, ఔరంగాబాద్, కోడెర్మా వంటి జిల్లాలు స్థిరమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేశాయి.దేశంలో పట్టణీకరణ మరింత విస్తృతంగా జరుగుతోందని నివేదిక పేర్కొంది. పెట్టుబడులు, వ్యాపారాలు, ప్రతిభావంతులైన మానవ వనరులు, మౌలిక వసతులు కొత్త నగరాల వైపు వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపింది. భవిష్యత్ పెట్టుబడులకు ఈ కొత్త వృద్ధి మార్గాలు కీలకంగా మారనున్నాయని డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ అభిప్రాయపడింది.

## సంపాదకీయం

# వందేమాతరం తీవ్ర దుమారం

భారత జాతీయ గేయం వందేమాతరం చుట్టూ మరోసారి తీవ్ర దుమారం రేపుతోంది న్యూఢిల్లీలో నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా సాగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో, భవిష్యత్‌లో పార్టీ అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం గేయం మొదటి రెండు చరణాలను మాత్రమే పాడాలని కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయం వెలువడిన వెంటనే బీజేపీ కాంగ్రెస్‌ను లక్ష్యంగా పదునైన విమర్శలతో దాడి చేసింది. ఈ వివాదంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తమిళనాడులోని చెంగల్పట్టులో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేశ ప్రయోజనాలను, జాతీయ భావాలను తాకట్టు పెడుతోందని తీవ్రంగా ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నిర్ణయం కేవలం రాజకీయ స్వార్థంతో కూడుకున్నదని, ఇది దేశ విభజనకు పునాది వేసిన నాటి విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. మరోవైపు బీజేపీప జాతీయ అధ్యక్షుడు నితీన్ నబీన్ కాంగ్రెస్‌ను ఏకంగా కొత్త ముస్లిం లీగ్‌తో పోల్చారు.పార్లమెంట్ చేసిన చట్టాన్ని ధిక్కరిస్తూ కాంగ్రెస్ తన పాత విధానాలనే అమలు చేయాలని చూడటం విచారకరమని విమర్శించారు. దేశం గతంలో ఒకసారి వందేమాతరాన్ని రెండు భాగాలుగా విభజించే తప్పును అంగీకరించి తీవ్ర పరిణామాలను ఎదుర్కొంది. ఇప్పుడు రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మళ్లీ అదే విధమైన రాజకీయాలను ముందుకు తీసుకెళ్తోంది. వందేమాతరాన్ని రచించిన బంకిం చంద్ర ఛటర్జీని, స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను కాంగ్రెస్ అవమానిస్తోంది." అని అమిత్‌షా అన్నారు. రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. " దేశం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన వేలాది మంది అమరవీరులు ఈ వందేమాతర గేయాన్ని తమ శ్వాసగా మార్చుకొని పోరాడారు. అటువంటి పవిత్ర గేయాన్ని అవమానించడాన్ని కాంగ్రెస్ ఇప్పుడు తన అధికారిక పాలసీగా మార్చుకుంది" అని నబీన్ విమర్శించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధికారికంగా తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా దేశ ఆత్మగౌరవాన్ని ఓటు బ్యాంకు రాజకీయాల వద్ద తాకట్టు పెట్టారని, అందుకే నేటి కాంగ్రెస్ సరికొత్త ముస్లిం లీగ్‌గా అవతరించినట్టు కామెంట్ చేశారు. ఈ వివాదం ఆగస్టు 15 వేడుకల సందర్భంగా మొదలైంది. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ సమయంలో ఎంపీ సోనియా గాంధీ వందేమాతరం పూర్తి గేయాన్ని పాడకుండా నిలిపివేయడానికి ప్రయత్నించారని బీజేపీ ఆరోపించింది. అయితే కాంగ్రెస్ ఈ ఆరోపణలను ఖండించింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూర్చోవడానికి కుర్చీ వేయమని మాత్రమే సోనియా గాంధీ అడిగారని వివరణ ఇచ్చింది. అప్పటి నుంచి ఇరు పార్టీల మధ్య వందేమాతరం ఆలపించడంపై ఆరోపణలు, ప్రత్యారోపణలు సాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం వివాదానికి మూలాలు దాదాపు 9 దశాబ్దాల క్రితం నాటి కాంగ్రెస్ తీర్మానం. కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ తాము కొత్తగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని 1937 నాటి కాంగ్రెస్ చారిత్రక కమిటీ సిఫార్సులనే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. వందేమాతరం గేయాన్ని బంకిం చంద్ర చటోపాధ్యాయ 1875లో సంస్కృతం, బెంగాలీ భాషల్లో రాశారు. ఇది మొదట 1875 నవంబర్ 7న బంగదర్శన్ అనే సాహిత్య పత్రికలో ప్రచురితమైంది. ఆ తర్వాత 1881లో ఆయన రాసిన ఆనందమఠ్ నవలలో చేర్చారు. ఈ నవల బెంగాల్ ప్రాంతం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు బ్యాక్‌గ్రౌండ్‌లో సాగుతుంది. 1905 నాటి స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం భారతీయుల ప్రధాన సమరనాదంగా మారింది. అయితే 1937 అక్టోబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష చంద్రోస్‌కు రాసిన లేఖలో వందేమాతరం నవల ముస్లింలలో కొన్ని ఆందోళలను కలిగిస్తోందని పేర్కొన్నారు. అదే సమయంలో ఈ అభ్యంతరాలు అధిక శాతం మతోన్మాదులు సృష్టించినవని కూడా నెహ్రూ అభిప్రాయపడ్డారు. ఈ వివాదంపై రవీంద్రనాథ్ ఠాగూర్ అభిప్రాయాన్ని కోరారు. ఠాగూర్ ఈ గేయంలోని మొదటి రెండు చరణాలను, మిగిలిన చరణల నుంచి వేరు చేసి చూడాలని సూచించారు. ఠాగూర్ ఇచ్చిన ఈ సలహాతో 1937 అక్టోబర్‌లో మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, వల్లభాయ్ పటేల్, అబుల్ కలాం ఆజాద్ వంటి ప్రముఖులతో కూడిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక కీలక తీర్మానం చేసింది. జాతీయ సభలలో వందేమాతరాన్ని ఆలపించేటప్పుడు కేవలం మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని ఆ తీర్మానంలో సిఫార్సు చేశారు. గాంధీ కూడా 1939 జులై నాటి హరిజన్ పత్రికలో వ్యాసం రాస్తూ... స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం హిందూ- ముస్లింలను ఏకం చేసిన గొప్ప సమరనాదం అని పేర్కొన్నారు. కానీ, దీనిని బలవంతంగా రుద్దడాన్ని ఆయన వ్యతిరేకించారు. ఎవరైనా అభ్యంతం చెబితే సదస్సుల్లో పాడటం నిలిపివేయవచ్చని, వివాదాలకు తావు ఇవ్వకూడదని అభిప్రాయపడ్డారు. వందేమాతరం పూర్తి గేయం మొత్తం ఆరు చరణాలు ఉన్నాయి. జాతీయ గేయంగా అధికారిక హోదా పొందిన కేవలం మొదటి రెండు చరణాలు మాత్రమే. ఇందులో దేశ ప్రకృతి అందాలు, నదీ జలాలు, పచ్చనని పంట పొలాలు, ఫలసాయాన్ని వర్ణిస్తూ మాతృభూమికి ప్రణామాలు అర్పిస్తారు. దీనిపై ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు లేవు. కానీ 3,4, 5, 6 చరణాల చుట్టూ వివాదాలు నడుస్తున్నాయి. మూడో చరణంలో మాతృభూమి రక్షణ కోసం కోట్ల కొద్ది చేతులు కత్తులు పట్టుకొని సిద్ధంగా ఉన్నాయని యుద్ధ సంకేతాలు ఇస్తుంది. నాల్గో ఐదో చరణాలు మాతృభూమిని దుర్గాదేవి, లక్ష్మీదేవి, సరస్వతీ దేవి హిందూ దేవతలతో పోల్చి పూజిస్తారు. ముస్లిం అభిప్రాయం ప్రకారం ఇస్లాంలో కేవలం అల్లా తప్ప మరెవరినీ పూజించకూడదు. మాతృభూమిని దేవతగా ఆరాధించడం ఇస్లాం సిద్ధాంతాలకు విరుద్ధమని వారి వాదన. ఈ వివాదం ఈనాటిది కాదు. గత ఏడాది డిసెంబర్‌లో వందేమాతరం 150 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా పార్లమెంటులో చర్చ జరిగింది. లోక్‌సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ... నెహ్రూ ముస్లీం లీగ్ ఒత్తిడికి తలొగ్గి వందేమాతరాన్ని కుదించారని ఆరోపించారు 1937లో జిన్నా అభ్యంతరం చెప్పినప్పుడు నెహ్రూ దీనిపై వెనక్కి తగ్గారని మోదీ విమర్శించారు. దీనికి కౌంటర్‌గా ప్రియాంకా మాట్లాడుతూ.. నెహ్రూ రాసిన లేఖలోని పూర్తి భాగాలను ప్రస్తావించారు. ముస్లిం లీగ్ చేస్తున్న ఆందోళనలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని నాడే చెప్పారని గుర్తు చేశారు. అదే సమయంలో వందేమాతరాన్ని బలవంతంగా రుద్దడం మంచిది కాదని విపక్షాలు అభిప్రాయపడ్డాయి. వందేమాతరాన్ని అవమానించం లేదా దాని ఆలాపనను అడ్డుకోవడాన్ని పార్లమెంట్ నేరంగా పరిగణిస్తూ చట్టాన్ని తెచ్చింది. అనంతరం కేంద్రప్రభుత్వం జాతీయ గేయానికి సంబంధించి తొలిసారిగా అధికారిక ప్రోటోకాల్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం గేయంలోని మొత్తం ఆరు చరణాలను ఆలపించడాన్ని తప్పనిసరి చేసింది. కేంద్రం తెచ్చిన కొత్త రూల్స్ ప్రకారం అధికారిక కార్యక్రమాల్లో ఆరు చరణాలు పాడాల్సి ఉండగా, కాంగ్రెస్ తన సొంత పార్టీ వేడుకల్లో మాత్రం మొదటి రెండు చరణాలకే పరిమితం కావాలని నిర్ణయించుకుంది. ఈ వివాదం భవిష్యత్‌లో మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది

# రెండు హత్యలు-ఎన్నో ప్రశ్నలు



మన కళ్లముందే సమాజం ఎంతగా పతనమవుతున్నదో చెప్పటానికి ఈ నెల 11న నల్లగొండ జిల్లాలోని కొండమ ల్లేపల్లిలో ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యోదంతమే ఉదాహరణ. కేరళలోని అలప్పుజ జిల్లాలో గత శనివారం ఒక వృద్ధుణ్ణి చంపిన ఘటన సైతం దీన్నే పోలివుండటం యాదృచ్ఛికం కాదు. ఆదాయం పేరు చెప్పి ప్రభుత్వాలు మద్యాన్ని విక్రయిస్తున్నాయి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను నియంత్రించటంలో ఘోరంగా విఫలమవుతున్నాయి. ఇవన్నీ ఏ వయసు వారికైనా సులభంగా లభ్యమవుతున్నాయి. హత్యలు చేయడానికి ఎన్ని మార్గాలుంటాయి, ఎలా తప్పించుకోవచ్చు అనే ప్రశ్నలకు సామాజిక మాధ్యమాల్లో సవాలక్ష సమాధానాలు క్షణాల్లో దొరుకుతాయి. డబ్బుంటే అందుబాటులోకొచ్చే ఖరీదైన ఉపకరణాలు, జల్సాల గురించిన కోట్లాది వీడియోలు అందుబాటులో ఉంటాయి. ఇన్ని ప్రలోభాలు కళ్ల ముందుంటే, ఏం చేసినా ఎవరికీ దొరక్కుండా తప్పించుకోగలమన్న భరోసా కనిపిస్తుంటే... పర్యవసానాలేమిటన్న స్పృహ కొరవడిన తెలిసీతెలియని వయసు పిల్లలు నేరాలవైపు మొగ్గటంలో ఆశ్చర్యమేముంది? హంతకులిద్దరూ పదో తరగతి పిల్లలంటే, ఎనిమిదో తరగతికే వారికి దురలవాట్లు సోకాయంటే దిగ్భ్రాంతి కలుగుతుంది. తొమ్మిదో తరగతిలోనే ఆ పిల్లలు గోవా పోయి జల్సాలు చేసుకున్నారని కూడా చెబుతున్నారు.

ప్రిన్సిపాల్ రూపారెడ్డి ఆ ఇద్దరు టీనేజర్ల దగ్గర సెల్‌ఫోన్లుండటాన్ని, వారు తరచు ఎవరితోనో సంభాషిస్తుండటాన్ని సకాలంలోనే గమనించారు. తల్లిదండ్రుల్ని పిలిపించి వారి దృష్టికి తీసుకొచ్చారు. హాస్టల్ నుంచి పంపించేశారు. పాఠశాలలో ఆ పిల్లలు మత్తు పదార్థాలు తీసుకొంటుండగా ఫొటోలు తీశారు. మళ్లీ తల్లిదండ్రులకు చెప్పిచూశారు. చదువుకుని, ఉన్నతోద్యోగాలు వెలగబెడుతున్నవారికే అలాంటి పిల్లల ప్రవర్తన ఎటు దారితీయగలదన్న స్పృహ కొరవడుతున్నప్పుడు, కూలీనాలీ చేసుకునేవారికి ఏం అర్థమవుతుంది? ఆ క్షణంలో మందలించినా, వారిని సన్మార్గంలో పెట్టడానికి ఎవరిని సంప్రదించాలో తెలిసేదెలా? బాధ్యతను గుర్తించేదెలా? రూపారెడ్డి హత్యోదంతం ప్రముఖంగా వచ్చినరోజే హైదరాబాద్‌లో ద్విచక్రవాహనంపై అయిదుగురు మైనర్లు పెనువేగంతో వెళ్తూ ఇతరుల్ని హడలెత్తించారని మీడియా తెలిపింది. రోడ్డుపైకి వెళ్తే రోజుకి కనీసం ఒకటి రెండుచోట్ల ఇలాంటివారు తారసపడుతుంటారు. అదుపాజ్ఞల్లో ఉంచటం కాదు... ఆ పిల్లలు బడిలో ఏం నేర్చుకుంటున్నారో, వారికి ఏయే అంశాల్లో ఆసక్తి ఉందో నిత్యం గమనించటం తల్లిదండ్రుల బాధ్యత. ఇది కొరవడటంతో పిల్లలు క్రమేపీ హింసాత్మక ప్రవృత్తివైపు జారుకుంటున్నారు. సమాజానికి ఉపద్రవంగా పరిణమిస్తున్నారు.

కేరళ ఉదంతంలోనూ దాదాపు ఇవే ఆనవాళ్లు కనబడతాయి. పదమూడేళ్ల బాలిక తన ఫోన్ వాడకంపైనా, మగపిల్లలతో మాట్లాడటంపైనా ఆంక్షలు విధించిన తాతపై కక్ష పెంచుకుంది. అమ్మ, అమ్మమ్మ లేకపోవటం చూసుకుని గత శనివారం రాత్రి స్నేహితురాలింట్లో చదువుకోవాలంటూ తాతకు చెప్పి వెళ్లింది. ముగ్గురు మగపిల్లలకు ఇంట్లోకెలా ప్రవేశించవచ్చునో, ఎక్కడేం ఉంటాయో ముందే చెప్పివుంచింది. వారతన్ని హతమార్చగా, ఆ మర్నాడు ఏం ఎరగనట్టు రెండుసార్లు ఇంటికెళ్లింది. తలుపుకొట్టింది. ఇరుగుపొరుగును పిల్చి తలుపులు బద్దలుకొట్టించింది. నల్లగొండ జిల్లా ఉదంతం మాదిరే ఇక్కడ కూడా తప్పించుకొనేందుకు పిల్లలు గ్లోవ్స్ కొనుక్కున్నారు. కేరళ ఉదంతంలో తమ ఉనికి పోలీసు జాగిలాలు పసిగట్టకుండా కారంపొడి చల్లారు.

ప్రశ్నించటాన్ని నేరంగా చూసే ప్రభుత్వాలకు ఇన్ని దుర్వ్యసనాలు పిల్లలకు అందుబాటులోకొస్తున్నాయన్న స్పృహ లేదు. చదువుతోపాటు పిల్లల్ని ఆలోచింపజేసే, ఉత్సాహ పరిచే కార్యకలాపాలేవీ బడుల్లో ఉండవు. తొమ్మిదో తరగతి చదివే పిల్లలు గోవా క్యాసినోల్లో, బీచ్‌లలో గడిపినా వారిని పసిగట్టలేకపోయిన అక్కడి ప్రభుత్వం సిగ్గుపడాలి. గోవాను స్ఫూర్తిగా తీసుకుని వైజాగ్ బీచ్‌కి అలాంటి 'సరదాలు' తీసుకురావాలని ఏపీ ప్రభుత్వం ఉవ్విళ్లూరుతోంది. పిల్లలు, యువత నాశనం కావటానికి తోడ్పడేవన్నీ అందుబాటులోకి తెచ్చే ప్రభుత్వాలున్నచోట ఇంటిపెద్దలైనా, ఉపాధ్యాయులైనా నిస్సహాయులుగా మిగలకేం చేస్తారు?

# రాజకీయ ఖైదీలకు విముక్తి ఎప్పుడు?



నేరాలు చేశారు లేదో నిర్ధారణ జరుగకుండానే వేలమంది ఏండ్ల తరబడి విచారణ ఖైదీలుగా శిక్ష అనుభవిస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో సుమారు 6000 మంది విచారణ ఖైదీలుగా బందీలుగా నలిగిపోతున్నారు. రాజకీయ ఖైదీలపై కేసులను ఎత్తివేసి బేషరతుగా విడుదల చేయాలని హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రజాస్వామిక వాదులు, న్యాయవాదులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడిని పెంచుతున్నారు. మరోవైపు జైలులోనే దీక్షలు చేస్తూ రాజకీయ ఖైదీలు కూడా న్యాయం కోసం పోరాడుతున్నారు.మానవ హక్కుల సంక్షేమ సేవలకు మద్దతు ఇవ్వడం రాజకీయ ఖైదీలు హక్కుల కోసం ఆందోళనబాట పడుతున్నారు. జైలు గోడల మధ్యనే నిరసనలు చేపడుతున్నారు. ముఖ్యంగా జగదల్‌పూర్, భువనేశ్వర్, రాయపూర్, సుకుమా జైళ్లలో గతంలో పలువురు ఖైదీలు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి. మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ దాదా ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు పెట్టారు. 6000 మంది ఖైదీలను ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని కోరారు. దీనికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. 2026 ఆగస్టు 15న తొలి విడతలో వెయ్యి మందిని విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇంతవరకు ఏ ఒక్కరిని కూడా విడుదల చేయలేదు. ముఖ్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన ఆర్కే సహచరి శిరీష, బాలకృష్ణ సహచరి అనురాధ ఛత్తీస్‌గఢ్ జైళ్లలో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. జార్ఖండ్‌కు చెందిన మావోయిస్టు పార్టీ సభ్యుడు అశుతోష్ రాంచీలో కేసులో ఆలస్యం చేస్తున్నారని అతని న్యాయవాది ఆరోపించారు.లీగల్ ఎయిడ్ సేవలను అన్వేషించడం తెలంగాణలోని తిరుమలగిరికి చెందిన కోసపు అశోక్‌రెడ్డితోపాటు ఆయన సహచరి ఆశ మధ్యప్రదేశ్‌లోని జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇదే అశోక్‌రెడ్డిపై జార్ఖండ్ జైలు అధికారులు విచక్షణారహితంగా దాడి చేశారు. విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, చర్లపల్లి, చంచల్‌గూడ జైళ్లలో సుమారు 80 మంది జైలు జీవితం అనుభవిస్తున్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ బ్యూరో సభ్యుడు కిషన్ జార్ఖండ్ జైలులో వృద్ధాప్యం, అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. కిషన్ సహచరి జార్ఖండ్‌కు చెందిన గీతు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. దీపక్ అనే ఖైదీ కలకత్తా జైలులో మగ్గుతున్నాడు. తమిళనాడు రాష్ట్ర కమిటీ సభ్యుడు మరో దీపక్ ఛత్తీస్‌గఢ్‌లో దవాఖానలో అరెస్టయ్యాడు. తెలంగాణ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి. దామోదర్ భార్య రజిత ఆశన్న సహచరి శ్రీవిద్య చంచలగూడ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. శివారెడ్డి అలియాస్ కిరణ్ వేంగు కూడా జైలు జీవితం అనుభవిస్తున్నారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన దుబాసి శంకర్ అలియాస్ మహేందర్ రమేశ్ ఏడేండ్లుగా భువనేశ్వర్ జైలులో విచారణ ఖైదీగా ఉన్నారు. శంకర్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తున్నది. 2017లో రామడుగు ఎన్‌కౌంటర్‌లో శంకర్ భార్య లత అలియాస్ భారతి చనిపోయారు. కందమాల్ కలహంజా నవపాడ జైళ్లలో మావోయిస్టు రాజకీయ ఖైదీలు 1000 మందికి పైగానే విచారణ ఖైదీలుగా ఉన్నారు. ముఖ్యంగా ఆదివాసీ ఖైదీల జీవితాలు జైలులోనే అర్థాంతరంగా ముగిసిపోతున్నాయి. కోర్టులు శిక్షలు వేయకుండానే ఏండ్లకు ఏండ్లు జైళ్లలో నలిగిపోతున్నారు.క్రిమినల్ లీగల్ సేవలను శోధించడం సరైన వైద్యం అందక పలువురు చనిపోతున్నారు. పరివర్తన కేంద్రాలుగా ఉండాల్సిన జైళ్లు మృత్యుకూపాలుగా మారుతున్నాయి. నయాగుడి దాడి కేసులో పోలీసులు అరెస్టు చేసిన రవి అనే ఆదివాసి, 2021లో భువనేశ్వర్ జైలులో గుండెపోటుతో చనిపోయారు. కానీ కోర్టు మాత్రం రవిని నిర్దోషిగా ప్రకటించింది. తెలంగాణకు చెందిన నిర్మల మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జైలులో 2022లో వైద్యమందక చనిపోయారు. ఇలా ఎంతోమంది విచారణ ఖైదీలు శిక్షలు పడకుండానే విచారణ ఖైదీలుగా, దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు, తుదిశ్వాస విడుస్తున్నారు. విచారణ ఖైదీలపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. దేశంలో మావోయిస్టు పార్టీనే లేనప్పుడు మావోయిస్టు సానుభూతిపరుల పేరిట కేసులు, అరెస్టులు, జైలు శిక్షలు ఎందుకు? ఆదివాసుల అరెస్టులు ఎందు కు? మావోయిస్టు నేతలను, అనారోగ్యంతో బాధపడుతున్న రాజకీయ ఖైదీలను, ఏండ్ల తరబడి జైలులో మగ్గుతున్న వారిని విడుదల చేయాలి. నాలుగు గోడల మధ్య మిగిలిపోతున్న వారి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవతా దృక్పథంతో స్పందించాలి.

## బలమైన సర్పం చలిచీమల చేత చిక్కి..!

ఈడీ , సీబీఐ దాడుల ద్వారా విపక్షాలను చీల్చి కేంద్రంలో తమ బలాన్ని పెంచుకున్న బీజేపీ ఇప్పుడు యువత ఉద్యమానికి వణికిపోతున్నది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాన మంత్రి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ ఉపన్యాసాల్లో ప్రధానంగా యువత, విద్యారంగం గురించి ప్రస్తావించారు. ఇదంతా జెన్-జీ ఉద్యమ ప్రభావం అని తెలుస్తున్నది. జెన్-జీ ఢిల్లీ జంతర్ మంతర్‌లో జరిపిన ఉద్యమం దేశ రాజకీయాలపై తీవ్రమైన ప్రభావం చూపింది. విద్యార్థులు అడుగుతున్నది తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు. టీచర్లను నియమించాలని, కూలిపోతున్న పాఠశాల భవనాలను బాగు చేయాలనే డిమాండ్లతో ఉత్తరాదిలో అనేక రాష్ట్రాల్లో బడి పిల్లలు కూడా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 240 సీట్లు మాత్రమే సాధించిన బీజేపీ, మిత్రపక్షాల మద్దతుతో అధికారంలో కొనసాగుతున్నది. సర్వ వ్యవస్థలను ఉపయోగించుకొని బలం పెంచుకోవాలని చూస్తూ నియంతృత్వం చెలాయిస్తున్నది. ఈ తరుణంలో యువతరం ఉద్యమం పుణ్యమా అని ఉత్తరాదిలో పాఠశాలలు ఎంత దయనీయంగా ఉన్నాయో దేశానికి తెలిసి వచ్చింది. అక్కడి పాఠశాలల వీడియోలు యూట్యూబ్‌లో కనిపిస్తున్నాయి. తాగి పాఠశాలలోనే పడిపోయిన టీచర్, అధ్వానంగా ఉన్న తరగతి గదులు, టాయిలెట్స్, కూలిపోతున్న గదులు ఇవన్నీ అందరూ చూసే అవకాశం లభించింది. ఓ పాఠశాలలో తరగతి గదిలోనే స్కూల్ సిబ్బంది మందు పార్టీ చేసుకుంటుంటే అక్కడికి వెళ్లిన యూట్యూబర్ 'ఇదేంటి?' అని అడిగితే 'మా స్కూల్ మా ఇష్టం' అని సమాధానం చెప్పడం ఓ వీడియోలో కనిపిస్తున్నది. బడిపిల్లల ఉద్యమానికి ప్రభుత్వం ఎంతగా వణికి పోతున్నదో చెప్పడానికి రాజస్థాన్ ప్రభుత్వం జారీ చేసిన జీవోనే సాక్ష్యం. కాక్రోచ్ జనతా పార్టీ స్కూల్ రీక్ కరో ఉద్యమాన్ని ప్రకటించగానే ఈ జీవో జారీ చేసింది. ప్రధానోపాధ్యాయుడి అనుమతి లేకుండా పాఠశాలలోకి ప్రవేశించి తరగతి గదులు, టాయిలెట్స్ వీడియోలు తీయవద్దు, పిల్లలతో మాట్లాడకూడదు అని ఉత్తర్వుల్లో పేర్కొన్నది. కేసులు పెట్టినా, దాడులు చేసినా పాఠశాలలు బాగుచేసుకొనే ఉద్యమం, పాఠశాలల సందర్శన ఆగదని కాక్రోచ్ జనాత పార్టీ తేల్చిచెప్పింది. ఎవరి ఆదేశాలను పట్టించుకోబోమని, పాఠశాలలకు వెళ్లి, అక్కడి పరిస్థితిని రికార్డ్ చేస్తూనే ఉంటామని, కేసులు పెడితే పెట్టుకోవాలని సవాల్ చేసింది. 'మహాత్మాగాంధీ పేరును తుడిచివేయాలి' అంటూ బీజేపీ అభిమానులు వాట్సాప్ ఉద్య మం ద్వారా ఎన్నో ఏండ్ల నుంచి ప్రయత్నిస్తుంటే చివరకు బడి పిల్లలు కూడా గాంధేయ మార్గం లో ఉద్యమించడం బీజేపీ పాలకులకు నిద్ర లేకుండా చేస్తున్నది. 'పాఠశాలల అధ్వానస్థితిని వీడియోలో రికార్డ్ చేస్తే జాతీయ భద్రతకు ముప్పు' అని ఆ రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్నది. గతంలో ఉద్యమాలు అంటే ఒకే చోట పెద్ద ఎత్తున నిరసనకారులు చేరి ఆందోళనకు దిగేవారు. లాఠీఛార్జ్‌తో ఇలాంటి ఆందోళనను పాలకులు అణచి వేస్తారేమో! కానీ ప్రతీ గ్రామంలో, పాఠశాలలో జరిగే ఆందోళనను ఏం చేయగలరు? బడి పిల్లలు అందరూ రోడ్డు మీద బైఠాయించడంతో ఓ పోలీసు అధికారి వారిని బెదిరించినట్టుగా తరగతి గదిలోకి వెళ్తే ఏం జరుగుతుంది? మీరు చదువుకున్నారు, పోలీస్ అయ్యారు, మీ పిల్లలు ప్రైవేట్ స్కూల్‌లో చదువుకుంటున్నారు, మరి మాకు చదువు వద్దా? టీచర్లు లేకుండా ఎలా చదువుకోవాలి? అని ఓ విద్యార్థిని ప్రశ్నించేసరికి ఆ పోలీసు అధికారి మౌనంగా ఉండి పోయారు. కాక్రోచ్ జనతా పార్టీ తమ ఉద్యమం నేషన్ వైడ్ సోషల్ ఆడిట్ అని చెప్తున్నది. ప్రభుత్వ పాఠశాలలు ఎలా పని చేస్తున్నాయో ప్రజలు తనిఖీ చేస్తే తప్పేంది? ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవాలి? ఈ ఆందోళన తర్వాత మధ్యప్రదేశ్‌లో కొన్ని పాఠశాలల్లో ఫ్యాన్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించారు. బెంగాల్ బంకరాలో కాక్రోచ్ జనతా పార్టీ వాలంటీర్ ఒక పాత పాఠశాల దుస్థితిపై వీడియో తీసిన తర్వాత ఘర్షణలో వాలంటీర్ తండ్రి మరణించాడు. ఇది హత్య అని ఆరోపణ, విచారణ జరుగుతున్నది. అధికారిక లెక్కల ప్రకారమే దేశవ్యాప్తంగా లక్ష పాఠశాలల్లో సరైన టాయిలెట్లు లేవు, 1.19 లక్షల పాఠశాలలకు విద్యుత్తు సౌకర్యం లేదు అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కలే చెప్తున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ నాయకుడు దీప్కే సొంత గ్రామం మహారాష్ట్రలోని హింగోలి పాఠశాలలో కనీస సౌకర్యాలు లేని విషయాన్ని ఆ పార్టీ తెలిపింది. స్వాతంత్ర్య దినోత్సవ ఉపన్యాసాల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రధాన మంత్రి, పలువురు ముఖ్యమంత్రులు తమ ప్రసంగాల్లో యువత , విద్యార్థుల సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు. అంటే సమస్య తీవ్రత పాలకులకు అర్థమయ్యే ఉంటుంది. అన్ని సమస్యలకు వాట్సాప్ యూనివర్సిటీ ప్రచారమే సమాధానం అని ఇంతకాలం బీజేపీ భావిస్తూ వచ్చింది. గాంధీజీ వల్లనే దేశ విభజన జరిగింది అని, నెహ్రూ ముస్లిం అని చిత్ర విచిత్రమైన అబద్ధాలను వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా బీజేపీ ఐటీ సెల్ ద్వారా ప్రచారం చేసేవారు. 'నిజం, అబద్ధం ఏదైనా కావొచ్చు, మేం క్షణాల్లో జనంలోకి పంపగలం' అని ఐటీ సెల్ గురించి అమిత్ షా గర్వంగా చెప్పారు. జెన్-జీ ఉద్యమం బీజేపీ ఐటీ సెల్‌ను చావుదెబ్బ తీసింది. జెన్-జీ ముందు వాట్సాప్ యూనివర్సిటీ వెలవెలబోయింది.

## ఉప్పల్ సాయిబాబా కాలనీ లో
## 60 లక్షల తో అభివృద్ధి పనులు ప్రారంభం-

---అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, ఆగస్టు 21 ( మన మీ వార్త):



ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో



భాగంగానే శుక్రవారం పరమేశ్వర్ రెడ్డి , సాయిబాబా కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.ఉప్పల్ సాయిబాబా కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం తోపాటు తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బిక్షపతి గౌడ్ ,ప్రధాన కార్యదర్శి పి.ఆర్ సుబ్బారెడ్డి గ,యుగంధర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సునీత నర్సింహారెడ్డి మరియు తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,రామచంద్రయ్య శ్రీకాంత్ నరేష్ గౌడ్ మౌలానా రామాచారి ఉపేందర్ యాదవ్ రమణారెడ్డి లక్ష్మారెడ్డి శ్రీనివాస్ వెంకట్ రెడ్డి సురేష్ వెంకటేష్ దామోదర్ రెడ్డి బిక్షం రెడ్డి అంజిరెడ్డి నరసింహ సత్తిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కెమెరాతో సమాజానికి అద్దం..
## దత్రపు దేవాకు మరో అవార్డు

– 15 ఏళ్ల ఫోటో జర్నలిజానికి గుర్తింపు.. హైదరాబాద్ యూనివర్సిటీ నుంచి రెండోసారి సత్కారం



ఉప్పల్, ఆగస్టు 21 ( మన మీ వార్త):




గత 15 ఏళ్లుగా ఫోటో జర్నలిస్టుగా సేవలందిస్తున్న ఈనాడు జర్నలిస్టు దత్రపు దేవాకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం లభించింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం--2026 సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు అవార్డును అందజేశారు.యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్, కార్యక్రమ కన్వీనర్ డా. చెల్లి జనార్ధన్‌రావు చేతుల మీదుగా దత్రపు దేవా అవార్డును స్వీకరించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుంచి ఆయనకు అవార్డు లభించడం ఇది రెండోసారి కావడం విశేషం. గత 15 ఏళు ్లగా ఫోటో జర్నలిజంలో కొనసాగుతున్న దత్రపు దేవా.. ప్రజా సమస్యలు, సామాజిక అన్యాయాలు, సామాన్యుల ఇబ్బందులను తన కెమెరా ద్వారా సమాజం దృష్టికి తీసుకువస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఒక ఫోటో ద్వారా ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, సామాజిక బాధ్యతతో పనిచేస్తూ జర్నలిజానికి సేవలందిస్తున్నారు. దత్రపు దేవాకు మరోసారి ప్రతిష్ఠాత్మక అవార్డు లభించడంపై జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఆయన మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## విధులకు గైర్హాజరైన
## పంచాయతీ కార్యదర్శి కి మెమో జారీ

ఖానాపురం ఆగష్టు21 (వార్త ప్రతినిధి )



ఖానాపురం మండలం నాజీతండ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామపంచాయతీ పరిపాలన , వివిధ అభివృద్ధి పనులను ఎంపిడిఓ వి. అద్వైత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జ్యోతితో కలిసి గ్రామంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. తనిఖీ సమయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ విధులకు గైర్హాజరుగా ఉన్నట్లు గుర్తించారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో పాటు బాధ్యతారహితంగా వ్యవహరించినందుకు కార్యదర్శికి మెమో జారీ చేశారు.గ్రామపంచాయతీ పరిసరాలు, పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు సరిగా లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. డంపింగ్ యార్డు సమీపంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, వ్యర్థాలను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. నాజీతండ పల్లె ప్రకృతి వనం, నర్సరీ మరియు తడి--పొడి చెత్త వేరు చేసే షెడ్‌ను అధికారులు సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీలో మొక్కల సంరక్షణ, నీటి సరఫరా మరియు నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. షెడ్ లో చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా సక్రమంగా వేరు చేసి, వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాల భవనంలోకి మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.విధుల పట్ల బాధ్యతారాహిత్యం, పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ సునిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుగుట్టలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ఉప్పల్, ఆగస్టు 21 ( మన మీ వార్త):







ఉప్పల్ వెలుగుగుట్టపై కొలువై ఉన్న శ్రీ దుర్గామాత దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసంలోని రెండో శుక్రవారం సందర్భంగా సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అమ్మవారికి 16 షోడశ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి సామూహిక కుంకుమార్చన చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. రాహుకాల సమయంలో నిమ్మకాయల దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహామంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తుల కోరికలను తీర్చే కొంగుబంగారంగా వెలుగుగుట్టపై కొలువై ఉన్న శ్రీ దుర్గామాతను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ గౌరిగే పెద్ద మల్లేష్, ఈఓ రామ్ నరేష్, దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ గౌరిగే మల్లేష్ కురుమ, ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, రాజు నాయక్, కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అయిరేని సంతోష్, ఫోటోగ్రాఫర్ రుక్మ పాల్ రెడ్డి, జశ్వంత్ నాగమణి, రమాదేవి, అంజమ్మ, బాలమణి దీప్తి, ఐలయ్య, సునీత, బండారు మంజుల, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో 22(ఎ)
# భూముల వివాదాన్ని వెంటనే పరిష్కరించాలి

మన మీ వార్త ఆగస్టు 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

– బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ డిమాండ్.



వరంగల్ జిల్లా వ్యాప్తంగా 22(ఎ) నిషేధిత భూముల జాబితాలో చోటుచేసుకున్న తప్పిదాలు, అక్రమ చేర్పులపై సమగ్ర విచారణ జరిపించి, బాధిత రైతులు, భూ యజమానులకు న్యాయం చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.
శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్‌ను కలిసి 22(ఎ) భూముల సమస్యపై సమగ్ర వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 22(ఎ) నిషేధిత భూముల జాబితాలో తప్పిదాలు జరిగినట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంగీకరించిన నేపథ్యంలో, వరంగల్ జిల్లాలోనూ ఈ జాబితా రూపకల్పనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. గ్రామం, మండలం, సర్వే నంబర్ వారీగా 22(ఎ) భూముల పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వ కాలం నుంచి ఇప్పటివరకు 22(ఎ) జాబితాలో జరిగిన చేర్పులు, తొలగింపులపై పూర్తి ఆడిట్ నిర్వహించాలని, ధరణి/భూ భారతి సహా డిజిటల్ భూ రికార్డుల్లో జరిగిన మార్పులపై ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టాలని అన్నారు. తప్పుగా నిషేధిత జాబితాలో చేర్చిన ప్రైవేటు భూములను గుర్తించి వెంటనే తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

22(ఎ) జాబితాలో భూముల భారీ పెరుగుదల వెనుక కుట్ర, అధికార దుర్వినియోగం లేదా అక్రమ ఆర్థిక లబ్ధి ఉందా అనే కోణంలోనూ విచారణ జరపాలని, తప్పిదాలకు బాధ్యులైన అధికారులు, సిబ్బంది లేదా ఇతరులపై శాఖాపరమైన, అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ వ్యవహారంపై స్వతంత్ర న్యాయ విచారణ లేదా సీబీఐ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలన్న డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అలాగే 22(ఎ) జాబితాలో జరిగిన భారీ తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా, రెవెన్యూ మంత్రి కుటుంబ కంపెనీకి ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ సంస్థ నుంచి జరిగినట్లు వస్తున్న భారీ స్థాయి ఆస్తుల బదిలీ ఆరోపణలపై కూడా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని గంట రవికుమార్ డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు

వరంగల్ జిల్లాలోని 22(ఎ) భూముల పూర్తి జాబితాను బహిర్గతం చేయాలి.
గ్రామం--మండలం--సర్వే నంబర్ వారీగా వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.
22(ఎ)లో జరిగిన చేర్పులు, తొలగింపులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలి.
డిజిటల్ భూ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టాలి.
తప్పుగా చేర్చిన భూములను గుర్తించి బాధితులకు న్యాయం చేయాలి.
అక్రమాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
22(ఎ) వ్యవహారంపై స్వతంత్ర విచారణ జరిపించాలి.
22(ఎ) జాబితా తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి రాజీనామా చేయాలి.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు బైరి మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, జిల్లా కార్యదర్శి పోనుగోటి వెంకట్ రావు, జిల్లా నాయకులు గుర్రాల చంద్రమౌళి, వంచనగిరి రాజ్ కుమార్, శివ గార్లు పాల్గొన్నారు.

# రేవంత్ అన్న పడిన కష్టం ఇంతా అంతా కాదు:
# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి

ఉప్పల్, ఆగస్టు 21 ( మన మీ వార్త):



మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ కొన్ని అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కుటుంబ కార్యక్రమంలో రాజకీయ ప్రస్తావన ఎందుకు వచ్చిందో, వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో ఎందుకు అడ్డుకోలేదో మంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వీడియో వైరల్ అయిన వెంటనే ఎందుకు ఖండించలేదో కూడా స్పష్టం చేయాలన్నారు. సుష్మితకు కాంగ్రెస్ పార్టీతో సంబంధం ఉందా లేదా అన్న విషయాన్ని కూడా మంత్రి వెల్లడించాలని కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజా సమస్యలపై పోరాడారని, పోలీసు కేసులు, అరెస్టులు, నిర్బంధాలు, అవమానాలను ఎదుర్కొంటూ పార్టీని బలోపేతం చేశారని తెలిపారు. కార్యకర్తల్లో నమ్మకాన్ని నింపి, కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తిరిగి విశ్వాసాన్ని తీసుకొచ్చారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో తమలాంటి వేలాది మంది కార్యకర్తలు ఆయన వెంట నిలబడ్డారని, పార్టీ కోసం సొంత డబ్బు ఖర్చు చేసుకుని, పోలీసుల దెబ్బలు తింటూ ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. చివరకు ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని విశ్వసించి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని అన్నారు. అలాంటి రేవంత్ రెడ్డిని "రేవంత్ ఎవరు?" అన్నట్టుగా మాట్లాడటం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పోరాటంలో తాము ఎక్కడ ఉన్నామో, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఎంతగా శ్రమించామో తమకు తెలుసన్నారు. పదవులు వచ్చిన తర్వాత గతాన్ని మర్చిపోకుండా, కాంగ్రెస్ పార్టీ కోసం త్యాగాలు చేసిన కార్యకర్తల మనోభావాలను గౌరవించాలని సూచించారు. రేవంత్ రెడ్డిపై కుట్రలు జరిగితే చూస్తూ ఊరుకోబోమని వెంకటేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. అవసరమైతే ఒక్కొక్కరి రాజకీయ చరిత్రను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

## ఖానాపురంలో ముమ్మరంగా మోరీల నిర్మాణ పనులు

– సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో పనుల పరిశీలిన



ఖానాపురం ఆగష్టు21(వార్త ప్రతినిధి మల్లేష్ ) :

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఖానాపురం మండ కేంద్రంలో వీధుల వెంట వర్షపు నీరు నిల్వ ఉండకుండా సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో ముందస్తుగా మోరీల ఏర్పాటు పనులు చేపట్టారు.గ్రామంలోని పలు బజారులో రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోతున్న ప్రాంతంలో జెసిబీ సహాయంతో మోరీల ఏర్పాటు పనులను ప్రారంభించారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు కల్వర్టు పైపులు వేస్తున్నారు. ఈ పనుల వల్ల రోడ్లపై నీరు నిలవడం, దోమల బెడద, రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, అజహర్, కామిశెట్టి లక్ష్మీ సుధీర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తైన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్ఠించడం చారిత్రాత్మకం

: అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

(మన మీ వార్త న్యూస్), ఆగష్టు 21, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-





చారిత్రాత్మకమైన ఖిల్లా రామాలయంలో ఎత్తయిన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్ఠించడం చారిత్రాత్మకమని అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని హిందూ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్రకూటులు నిర్మించిన ఆలయం ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్రకూట రాజులు నిర్మించి, చత్రపతి శివాజీ మహారాజ్ గురువు సమర్థ రామదాసు అభివృద్ధి చేసిన ఖిల్లా రామాలయంలో 101 అడుగుల ధర్మ ధ్వజాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ధర్మ కార్యానికి హిందువులంతా ఏకమవ్వాలన్నారు. నగరవాసులందరికీ కనపడేలా ఎత్తైన ధ్వజాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గురుప్రసాద్, కార్యదర్శి మారయ్య గౌడ్, మాజీ ఛైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, కోశాధికారి వాసు, గంట లింగం, హిందూ సంస్థల ప్రతినిధులు కల్పె చిరంజీవి, నరేష్, ప్రవీణ్, సూరి, సంతోష్, సాయిరాం, సాయి, సందీప్ పాల్గొన్నారు.

# వివిధ పండుగలకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి

**- వబల్దియా కమిషనర్ టి.వెంకన్న**

మన మీ వార్త ఆగస్టు 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మిలాద్-ఉన్-నబీ, వినాయక చవితి నిమజ్జన ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్షించిన కమిషనర్.... నగరం లో వివిధ పండుగలను ప్రశాంత వాతావరణంలో, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జీడబ్ల్యూఎంసి కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.

శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్, శానిటేషన్,టౌన్ ప్లానింగ్,హార్టికల్చర్ తదితర సంబంధిత విభాగాల అధికారులతో కమిషనర్ సమావేశమై రాబోయే పండుగల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. పండుగలకు ముందుగానే అన్ని పనులను పూర్తి చేసి, అవసరమైన మౌళిక సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు.
ఈ నెల 26న మిలాద్ ఉన్ నబీ సందర్భంగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమాలు జరిగే ప్రాంతాలు, ప్రధాన రహదారులు, ప్రార్థనా స్థలాల పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ, లైటింగ్, రహదారుల మరమ్మతులు తదితర పనులను పర్యవేక్షించి పూర్తి చేయాలని ఆదేశించారు.
అదేవిధంగా వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని నిమజ్జన ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని కమిషనర్ తెలిపారు. హనుమకొండ పరిధిలో 19 ప్రాంతాలు, వరంగల్ పరిధిలో 18 ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. హన్మకొండ పరిధి పద్మాక్షి దేవాలయం, సిద్ధేశ్వర దేవాలయం, బంధం చెరువు, భీమారం, కడిపికొండ వరంగల్ పరిధి చిన్నవడ్డేపల్లి చెరువు, ఉర్సుగుట్ట, కట్టమల్లన్న చెరువు తదితర ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.



నిమజ్జన ప్రాంతాలకు వెళ్లే అప్రోచ్ రోడ్ల మరమత్తులతో పాటు రహదారుల్లో గుంతల పూడ్చివేత, గ్రౌండ్ లెవలింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని, నిమజ్జనం జరిగే చెరువులలో ట్రాష్ కలెక్టర్ యంత్రం తో గుర్రపు డెక్కను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో చెరువుల్లో డీ-సిల్టింగ్ చేపట్టి నిమజ్జనానికి అనువైన పరిస్థితులను కల్పించాలని సూచించారు.
నిమజ్జన ప్రాంతాల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట్ల సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మంచినీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచడంతో పాటు నిమజ్జన ప్రాంతాల్లో డయాస్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.
ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, తెప్పలు, బోట్లను అవసరమైన మేరకు సిద్ధంగా ఉంచాలని, నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.
పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి నిమజ్జనం అనంతరం కూడా ఆయా ప్రాంతాల్లో వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.
పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇంజనీరింగ్, శానిటేషన్, ఇతర సంబంధిత విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట్ల తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ రాజ్ కుమార్, సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, సి హెచ్ ఓ లక్ష్మారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్, శానిటేషన్, తదితర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి గ్రామ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతాం








**- రాష్ట్రంలో కొత్త మండలాల ఏర్పాటు జరిగితే కొత్తకొండ మండలం ఏర్పాటు చేసి ఎర్రబెల్లి గ్రామాన్ని కొత్తకొండ లో కలుపుతాం**

**- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం - గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణ - మంత్రి పొన్నం ప్రభాకర్**

మన మీ వార్త ఆగస్టు 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హుస్నాబాద్ నియోజకవర్గం వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. గ్రామ ప్రజల నుంచి వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఎర్రబెల్లి గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు
ప్రజా ప్రభుత్వంలో ఎర్రబెల్లి గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.
- గ్రామంలో 1,508 రేషన్ కార్డులు ఉండగా, లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు.
- 468 పెన్షన్లు అమలులో ఉన్నాయి.
- రైతు భరోసా కింద 1,075 మంది రైతులకు లబ్ధి చేకూరుతోంది.
- రైతు బీమా కింద ఇప్పటివరకు 23 మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరగా, ముగ్గురు రైతు కుటుంబాలకు రూ.15 లక్షలు విడుదల చేశారు.
- 66 స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల కింద నిధులు విడుదల చేశారు.
- 147 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందించారు.
- 24 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. రెండో దశలో మరిన్ని ఇళ్లు మంజూరు కానున్నాయి.
- 716 కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతోంది.
- 612 కుటుంబాలకు మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సబ్సిడీ అందుతోంది.
- భూ భారతి కింద నమోదైన 26 కేసుల్లో 12 కేసులు పరిష్కరించారు.
- ఆయిల్‌పామ్ సాగు కింద 20 మంది లబ్ధిదారులు ఉన్నారు.
- గ్రామంలో వివిధ కార్యక్రమాల కోసం స్టీల్ బ్యాంక్ వినియోగిస్తున్నారు.
- అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

పల్లె దవాఖాన కోసం స్థలం విరాళం
ఎర్రబెల్లి గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు చేయాలని సర్పంచ్ శ్రవణ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఇందుకోసం తన తండ్రి జ్ఞాపకార్థం 3 గుంటల స్థలాన్ని విరాళంగా ఇస్తున్నట్లు సర్పంచ్ ప్రకటించారు.
గ్రామంలో సంపు నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించారు.
అంతర్గత రహదారుల నిర్మాణం, అంబేద్కర్ విగ్రహం నుంచి తండాకు వెళ్లే రహదారి పూర్తి చేయడం వంటి సమస్యలను సర్పంచ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే మంత్రి మంజూరు చేసిన రూ.10 లక్షలతో వీఓ భవనం నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించాలని మంత్రి సూచించారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం
గ్రామంలో ఆయిల్‌పామ్ సాగును మరింత పెంచాలని మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు సూచించారు.
ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు.
ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించాలి
జలసిరి పథకం కింద ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంకుడు గుంత నిర్మాణానికి ప్రభుత్వం రూ.6,500 వరకు సహాయం అందిస్తుందని తెలిపారు.
అదేవిధంగా పంట పొలాల్లో ఫామ్ పాండ్ నిర్మించుకుంటే ప్రభుత్వం రూ.1.30 లక్షల వరకు సహాయం అందిస్తుందని చెప్పారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి కాలువల ద్వారా నీరు
గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాలువల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి
ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని మంత్రి కోరారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు.

ఈ నెల 31 వరకు పెన్షన్ దరఖాస్తులకు అవకాశం
అర్హులైన వారు కొత్త పెన్షన్ల కోసం ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, హెచ్ఐవీ తదితర అర్హులైన వారికి సంబంధించిన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నెల రోజుల్లో నరహరి తండా - ఎర్రబెల్లి రోడ్డు పూర్తి
నరహరి తండా నుంచి ఎర్రబెల్లి వరకు పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను నెల రోజుల్లో పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.
గ్రామ అవసరాల కోసం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మట్టిని వినియోగించుకుంటే ఎవరూ అడ్డుకోవద్దని అధికారులను ఆదేశించారు.

కొత్తకొండ మండలం ఏర్పాటు కోసం కృషి చేస్తా
రాష్ట్రంలో కొత్త మండలాల ఏర్పాటు సమయంలో కొత్తకొండ మండలం ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తకొండ మండలం ఏర్పాటైనప్పుడు ఎర్రబెల్లి గ్రామాన్ని అందులో చేర్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.
పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలాల ఏర్పాటు ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

సోలార్ విద్యుత్‌తో అదనపు ఆదాయం
పీఎం సోలార్ ఘర్ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలు వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. అవసరానికి మించి ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించుకునే అవకాశం ఉందని తెలిపారు.
గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రవణ్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు నేతలు నివాళులర్పించారు

పరకాల ప్రతినిధి మన మీ వార్త



పరకాల పట్టణానికి చెందిన విజయ్ శ్రీ చిట్ ఫైనాన్స్ యజమాని కీ,,శే,, మొలుగూరి మురళీమోహన్ ఇటీవల గుండెపోటుతో మరణించగా ఈరోజు వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాదారం పి ఏ సి ఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి బిఆర్ఎస్ నాయకులు కొక్కిరాల రాకేష్ రావు గారు శనిగిరపు నవీన్,ఇంగిలి వీరేష్,శ్రీకాంత్,కోడెల శ్రీను తదితరులు పాల్గొన్నారులి

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ కొరకై పాదయాత్ర

**- క్రై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి హిమబిందు**



జవహర్ నగర్ ఆగస్టు 21: (వార్త ప్రతినిధి)

తెలంగాణ పబ్లిక్ స్కూల్ గబ్బిలాల్ పేట్ లో ఏర్పాటు కొరకై మేడ్చల్ కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని క్రై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి హిమబిందు తెలిపారు. పిల్లలు ఉన్నచోటే బడి కావాలనే నినాదంతో గబ్బిలాల్ పేట్ నుంచి మేడ్చల్ కలెక్టరేట్ వరకు ఈ నెల 24న నిర్వహించే పాదయాత్రలో అఖిలపక్షం నాయకులు, ప్రజలు స్వచ్ఛంద పాల్గొని విజయవంతం చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. లక్షల జనాభా కలిగిన జవహర్ నగర్ లో నర్సరీ నుండి 12వ తరగతి వరకు పాఠశాల ఉండాలని, విద్యా అందరికి అందాలనే లక్ష్యంతో పోరాటం చేస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల దగ్గరలో లేకపోవడంతో చదువు మానేస్తూ బాల్యవివాహాలు, మత్తు పదార్థాలకు అలవాటై బాల్యం బుగ్గిపాలవుతుందన్నారు. 5ఎకరాల స్థలంలో తెలంగాన పబ్లిక్ పాఠశాల తక్షణమే ఏర్పాటు చేయాలని కోఉతూ కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేస్తూ కలెక్టర్ కు విన్నవిస్తామని తెలిపారు. పాదయాత్రలో పలువురు మేధావులు, ప్రొఫెసర్లు, రాజకీయ, విద్యార్థి సంఘాలు పాల్గొంటాయని పేర్కొన్నారు.

## నేడు నేటి సరఫరా బంద్.....

మన మీ వార్త ఆగస్టు 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ధర్మసాగర్ 60 ఏం ఎల్ డి వ్యవస్థ లో సాంకేతిక సమస్య.... జి డబ్ల్యూ ఎం సి 21 ఆగస్టు 2026: ధర్మసాగర్ 60 ఏం ఎల్ డి వ్యవస్థలో సాంకేతిక సమస్య వల్ల వరంగల్ పరిధి లోని పలు ప్రాంతాల్లో నేడు (శనివారం) నీటి సరఫరా ను నిలిపి వేస్తున్నట్లు బల్దియా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు నేడోక ప్రకటన లో తెలిపారు.

ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ సాంకేతిక సమస్య వల్ల వరంగల్ పరిధి లోని కరీమాబాద్ ప్రాంతం లో ఒక రోజు (శనివారం) నీటి సరఫరా ను నిలిపి వేయడం జరుగుతుందని ఆయా ప్రాంతాల వాసులు ఇట్టి విషయాన్ని గమనించి బల్దియా కు సహకరించాలని ఈ ఈ కోరారు.

## అత్యవసర వేళల్లో వేగవంతమైన సమన్వయానికి వాకీటాకీలు: : కమిషనర్ వెంకన్న

మన మీ వార్త ఆగస్టు 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.




రోజువారీ విధి నిర్వహణలో అధికారులు వాకీటాకీలను సమర్థవంతంగా వినియోగించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న సూచించారు.
శుక్రవారం బల్దియా కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులకు వాకీటాకీలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలు, అత్యవసర పరిస్థితుల్లో అధికారుల మధ్య వేగవంతమైన సమాచార మార్పిడి, సమన్వయానికి వాకీటాకీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించి, విధి నిర్వహణలో వాకీటాకీల వినియోగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు.

## ఎస్టీపీల నిర్వహణపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి డాక్టర్ టికే శ్రీదేవి సమీక్ష

మన మీ వార్త ఆగస్టు 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



కమిషనర్ టి. వెంకన్నతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి డాక్టర్ టి.కె. శ్రీదేవి శుక్రవారం హైదరాబాద్ నుంచి జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్నతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, గ్రేటర్ వరంగల్ పరిధిలోని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (ఎస్టీపీ) నిర్వహణ, పురోగతిపై సమీక్షించారు. ఎస్టీపీలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, శుద్ధి ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్లాంట్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, మహేందర్, డీఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ రహదారుల పై భారీగా బ్యానర్లు

**- లారీని ఢీ కొట్టిన మహేంద్ర తార (కార్)**

బోడుప్పల్ సర్కిల్, ఆగస్టు 21 (మన మీ వార్త)






మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఇంద్రనగర్ నుంచి బోడుప్పల్ కమాన్ వరకు ప్రధాన రహదారులపై రోజు రోజుకి విచ్చలవిడిగా పెరుగుతున్న భారీ బ్యానర్లతో రోడ్డుకు ఇరువైపులా బ్యానర్లు ఉండడం వలన వాహనదారులు అంబేద్కర్ విగ్రహం వద్ద మహీంద్రా తార (కార్) కు, బ్యానర్లు రోడ్డుకు అడ్డుగా ఉండడం వలన వాహనదారులు లారీని ఢీ కొట్టడంతో మహేంద్ర తార (కార్) డోర్ డ్యామేజ్, ఎలాంటి ప్రాణ నష్టం జరగ లేదు. బాధ్యత లేని అధికారులు ఉండడంతో బ్యానర్లు విచ్చలవిడిగా వెలిశాయి, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు మౌనం పాటించడం వల్ల బోడుప్పల్ సర్కిల్ ప్రజలు అభ్యంతరం తెలుపుతున్నారు.

- మీ వార్త ఎఫెక్ట్-

## అక్రమ విద్యుత్ స్తంభాల తొలగింపు

**- మీ వార్త పత్రికకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు..**


వార్త
ట్రాన్స్కో సార్లు జర చూడండి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలం చిన్నకోడపాక శివారులో చలివాగు సమీపంలోని బ్రిడ్జి వద్ద అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను ట్రాన్స్కో అధికారులు తొలగించారు. ఈ ప్రాంతంలో కొందరు రైతులు సాంక్షన్ లేకుండా సింగిల్ఫేజ్ విద్యుత్ను అక్రమంగా వినియోగిస్తున్నారంటూ 'మీ వార్త'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన ట్రాన్స్కో అధికారులు వెంటనే చర్యలు చేపట్టి అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను తొలగించారు. ఇకపై అనుమతి లేకుండా విద్యుత్ సరఫరా చేసుకునే అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సుమారు 30 ఏళ్లుగా అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న వ్యవహారంపై అధికారులు చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. అక్రమ విద్యుత్ వినియోగాన్ని వెలుగులోకి తెచ్చి అధికారులు స్పందించేలా చేసిన 'మీ వార్త' పత్రికకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసిన నిర్మల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- వడ్యాల్,లక్ష్మణ్ చందా గ్రామంలో రోడ్డు వెడల్పు నిర్మాణం కోసం వినతి**

**లక్ష్మణ్ చందా ఆగస్టు 21 (మీ వార్త న్యూస్)**





కనకాపూర్ ఎక్స్ రోడ్ నుండి గోదావరి నది సమీపంలోని కమల్ కోట్ వరకు అక్కడినుండి జగిత్యాల మరియు నిజాంబాద్ జిల్లాల వరకు ఈ రోడ్డు వెళ్తుంది. అంతేకాకుండా ఇది వాహనాల రాకపోకలకు అనువైన రహదారి వడ్యాల్ గ్రామ భాగంలో మరియు లక్ష్మణ్ చందా గ్రామ భాగంలో రహదారిని వెడల్పు చేయడానికి అనుమతి కోరుతూ వడ్యాల్ లక్ష్మణ్ చంద గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. 2017 వ సంవత్సరంలో ఆర్ /అండ్ బి శాకవారు వడ్యాల్ లక్ష్మణ్ చందా వద్ద గ్రామ భాగాల వద్ద వదిలివేసి,డబల్ రోడ్డు నిర్మించారు. దీనివల్ల గ్రామంలోని ప్రజలు ఇరుగ్గా ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు సౌకర్యవంతంగా ఉండేందుకు రహదారిని వెడల్పు చేసి బలోపేతం చేయడం ఆవశ్యకం, ఆర్ అండ్ బి అధికారులు లైన్ అంచనాలను సిద్ధం చేసి ఉంచారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ ప్రభుత్వం రోడ్లు మంజూరు చేయవలసిందిగా కోరుతూ అలాగే ఆర్ ఎన్ బి ఈ ఎన్ సి మరియు ఆర్ ఎన్ బి సి ఈ బి వెంకటేశ్వరరావుని కూడా కలవడం జరిగింది.అలాగే లక్ష్మణ్ చందా గ్రామ పరిధిలోని కనకాపూర్ నుండి చింతల్ చందా వరకు రహదారిని ఎఎ 8/4నుండి 9/2 వరకు వెడల్పు బలోపేతం చేయడంతో పాటు సిసి డ్రైన్ల నిర్మాణం చేయాలని కోరుతూ రోడ్ల భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కలిసి వినతిపత్రం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు కూచడి శ్రీహరి రావు, లక్ష్మణ్ చందా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంద్ర నరేష్ రెడ్డి, వ్యవసాయ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## వరి వద్దు ఆరుతడి పంటలే ముద్దు

- వ్యవసాయ శాఖ



**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

పరకాల డివిజన్ గారి ఆధ్వర్యంలో ఈరోజు నాగారం గ్రామ సర్పంచి ఏరుకొండ శ్రీను రమాదేవి గారు అధ్యక్షనా గ్రామ రైతులతొ ఆరుతడి పంటల మీద ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ పి.కాటంరాజు మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం వల్ల వర్షాలు చాలా తక్కువగా కురుస్తున్నవి.కావున బావులు,బోర్లు, చెరువులు, భూగర్భ జలాలలో నీటి శాతం చాలా తక్కువగా ఉన్నందున వరి వేసే రైతులు ఎండిపోయి రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడే ప్రమాదము ఉంది. దయచేసి వరి పంటలు వేయకుండా ఆరుతాడి పంటలు పెసర, మినుములు, శనిగలు, కంది, పొద్దుతిరుగుడు మొదలైన పంటలు సాగు చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్, వార్డ్ సభ్యులు, రైతులు తిరుపతి శ్రీనివాస్, రాజు, వెంకట్ రెడ్డి అనిల్, కుమారు మొదలైన వారు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఈసీఐ కార్యదర్శి నవీన్ కుమార్

**మన మీ వార్త ఆగస్టు 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**






జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను పరిశీలించేందుకు వచ్చిన భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటరు సర్వే ప్రక్రియను, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ) నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు.

ఓటర్ల వివరాల సేకరణ, ధ్రువీకరణ తదితర అంశాలపై బి.ఎల్.ఓ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గార్లు పాల్గొని జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలకు చెందిన ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమగ్ర ఓటరు సర్వే నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో బీఎల్ఓలను నియమించి ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. జిల్లాలో నో మ్యాపింగ్ అనామలీస్లో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసేందుకు అదనపు ఏఈఆర్ఓలను నియమించేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.

ఓటర్లకు జారీ చేసిన నోటీసులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించాలని సూచించారు.

సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల వివరాల పరిశీలన, ధ్రువీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించినా ప్రత్యేక సమగ్ర ఓటరు సర్వే జరిగిన తీరును పిపిటి ద్వారా భారత ఎన్నికల కమిషనర్ చైర్మెన్ నవీన్ కుమార్ గారికి వివరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ తూర్పు నియోజక వర్గ ఇ ఆర్ ఓ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, నర్సంపేట ఆర్డీవో మరియు ఇ ఆర్ ఓ ఆర్డీవో ఉమారాణి, వర్ధన్నపేట ఇ ఆర్ ఓ మరియు వరంగల్ ఆర్డీవో సుమ, డి ఆర్వో విజయ లక్ష్మి, 13 మండలాల ఏ ఇ ఆర్ ఓ లు మరియు తహసీల్దార్లు , ఎలక్షన్ సూపరింటెంట్ రజిని తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ



**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

పరకాల పట్టణానికి చెందిన విజయ్ శ్రీ చిట్ ఫైనాన్స్ యజమాని కీ,,శే,, మొలుగూరి మురళీమోహన్ ఇటీవల గుండెపోటుతో మరణించగా ఈరోజు వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సోదా రామకృష్ణ , మున్సిపల్ కౌన్సిలర్ గూడెల్లి సదన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చందుపట్ల రాఘవరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకురాజు, నాయకులు ఏకు బొబ్బిలి, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారులి

# కొంపల్లి లో ప్రీతి రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సాగిన వరలక్ష్మి పూజలు

**మీ వార్త / కుత్బుల్లాపూర్ :**



మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వరలక్ష్మి వ్రతం సమాజం కోసం నిరంతరం శ్రమిస్తూ,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న అంగన్వాడీ, ఆశా కార్యకర్తలే 'నిజమైన లక్ష్మీస్వరూపులు' అని చాటిచెప్పారు డాక్టర్ ప్రీతి రెడ్డి. హైదరాబాద్ కొంపల్లిలోని తన నివాసంలో డాక్టర్ ప్రీతి రెడ్డి ఆధ్వర్యంలో 'శ్రీ వరలక్ష్మి పూజ' మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (గ్రాజ) నుంచి విచ్చేసిన దాదాపు 500 మందికి పైగా అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు..

ఈ సందర్భంగా డాక్టర్ ఎప్త. ప్రీతి రెడ్డి మాట్లాడుతూ..'లక్ష్మీదేవి అంటే కేవలం ధనాన్ని ఇచ్చే దేవత మాత్రమే కాదని,ఇంటింటికీ తిరిగి గర్భిణులు, పసిపిల్లల ఆరోగ్యాన్ని కాపాడే ప్రతి మహిళా లక్ష్మీదేవి స్వరూపమే,అని కొనియాడారు.క్షేత్రస్థాయిలో వారు పడే కష్టాన్ని గుర్తుచేసుకుంటూ,వారందరినీ ఆత్మీయంగా ఆహ్వానించి భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు పసుపు-కుంకుమలు, తాంబూలాలు అందించడం తనకు ఎంతో తృప్తిని ఇచ్చిందన్నారు.మహిళల ఆరోగ్యం కోసం కష్టపడే మన,నిజమైన లక్ష్ములకు,పసుపు-బొట్టు ఇచ్చే అవకాశం లభించడం నా అదృష్టంఅన్నారు.వీరి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం ఇలాగే ప్రత్యేకంగా పూజలు నిర్వహించాలని కోరుకుంటున్నాను.

ప్రీతీ రెడ్డి తెలిపారు.

## వక్ఫ్ బోర్డ్ భూమిలో జోరుగా అక్రమ నిర్మాణాలు

**బోడుప్పల్ సర్కిల్ కి టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంట్లో కూర్చొని జీతాలు తీసుకుంటున్నారా...?**

**బోడుప్పల్ సర్కిల్, ఆగస్టు 21 (మన మీ వార్త)**





మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10 పరిధిలోని బొల్లిగూడెం మరియు బాలాజీ నగర్ కాలనీలో సర్వే నెంబర్67,68, 69, గల వక్ఫ్ బోర్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేయడంతో కొందరు అధికారులకు సమాచారం ఇవ్వడంతో మున్సిపల్ అధికారులు వెంటనే వెళ్లి అక్రమంగా నిర్మాణాలను తూ తూ మంత్రంగా కూల్చివేశారు, అక్రమ నిర్మాణాల వెనుక మాజీ కార్పొరేటర్లు ఉండడంతో ఈ అక్రమ నిర్మాణాలకు తప్పుడు పత్రాలు సృష్టించి, మున్సిపల్ కార్పొరేషన్ కి లక్షల్లో గండి కొడుతూ, రాజకీయ పార్టీలు నాయకులు కోట్లల్లో సంపాదిస్తున్నారు. బోడుప్పల్ సర్కిల్ కి టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంట్లో కూర్చొని జీతాలు తీసుకుంటున్నారా...? అని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బోడుప్పల్ సర్కిల్ 10 పరిధిలో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు వాటిని అడ్డుకోవడం లేదు, పాలకవర్గం బాధ్యతలు పూర్తి ఐన తర్వాత విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజలు అనుకుంటున్నారు. రాజకీయ నాయకులు అక్రమ నిర్మాణాలతో కోట్లకు కోట్లు అక్రమంగా సంపాదిస్తున్నారు. మరోవైపు వక్ఫ్ బోర్డ్ స్థలాలు పూర్తిగా కబ్జాకు గురవుతున్నా పట్టించుకునే నాధుడే లేడు. బోడుప్పల్ సర్కిల్ 10 పరిధిలోని వక్ఫ్ బోర్డ్ భూములు, పూర్తిగా కబ్జాలకు గురవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పెండింగ్లో ఉన్న డీఏలతో సహా పీఆర్సీ అమలు చేయాలి

**(మన మీ వార్త న్యూస్):- ఆగష్టు 21, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**



పెండింగ్ లో ఉన్న డీఏలతో సహా పీఆర్సీ అమలు చేయాలని ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవోస్ నిజామాబాద్ అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ డిమాండ్ చేశారు. హైదరాబాద్లోని (హైదరాబాద్ ) టీఎన్జీవోస్ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.

**హెల్త్ స్కీమ్ను పటిష్టంగా అమలు చేయాలి**

ఎంప్లాయీస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగిన టీజీఈజేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సుమన్ జిల్లా పక్షాన మాట్లాడారు. పెండింగ్ బిల్లులను నెలకు రెండు వేల కోట్ల చొప్పున ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అంగన్వాడీ ఉద్యోగులకు జీతభత్యాలను పెంచాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని, నూతనంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని.. విధివిధానాలు ఖరారు చేయాలని కోరారు. సీపీఎస్ ను అంతం చేసేందుకు త్వరితగతిన చట్టసభల్లో చర్చించి, తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని డిమాండ్? చేశారు. కార్యక్రమంలో ఎంప్లాయీస్ జేఏసీ కో చైర్మన్లు రమేష్, రమణ రెడ్డి, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ నేతికుంట, శేఖర్, ఫైనాన్స్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఆర్యూపీపీ జిల్లా సెక్రెటరీ రమణాచారి, టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, టీఈఎస్ఎస్ఈ జిల్లా కార్యదర్శి తాటి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ పూజలు..

## ఆలయాల్లో సుహాసినుల కుంకుమార్చనలు



**(మన మీ వార్త న్యూస్), ఆగష్టు 21, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**



జిల్లావ్యాప్తంగా (నిజామాబాద్ ) వరలక్ష్మీ వ్రతాలను సుహాసినులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో.. నగరంలోని గంజ్?లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించేందుకు సుహాసినులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సదర్భంగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. మహిళలు పూజల్లో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మహిళలు తమ ఇళ్లల్లోనూ వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూలకు డిమాండ్? విపరీతంగా పెరిగింది. నగరంలో రైల్వే కమాన్?, రైల్వేస్టేషన్? వద్ద పూల దుకాణాలు, గంజ్?లో పూజాసామగ్రి దుకాణాలు సందడిగా కనిపించాయి.

# జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన.. ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

(మన మీ వార్త న్యూస్):- ఆగష్టు 21, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం నిజామాబాద్?లో పర్యటించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ భవేష్ పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు.

**నాగారంలో హౌసింగ్? టవర్స్?..**

నాగారంలోని నిర్మితి కేంద్రం వద్ద హౌసింగ్ టవర్స్ నిర్మాణం కోసం ఉదయం 7గంటలకు మంత్రి స్థల పరిశీలన జరపనున్నారు. అనంతరం 43వ డివిజన్ పాములబస్తీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో భేటీ కానున్నారు. ఉదయం 10.00 గంటలకు రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు



పత్రాలను పంపిణీ చేయనున్నారు. అక్కడి నుండి గూపన్?పల్లికి చేరుకొని తహశీల్దార్ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేస్తారు. అదేవిధంగా దుబ్బ ప్రాంతంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

**ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష**

ఉదయం 11.45 గంటల ప్రాంతంలో కలెక్టరేట్?కు చేరుకుని హౌసింగ్, రెవెన్యూ అంశాలపై ఉమ్మడి జిల్లాల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా ఇన్?ఛార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి పర్యటనను పురస్కరించుకుని కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. అదనపు కలెక్టర్ భుజంగరావు,ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్?వో గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీవో రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీవో సందీప్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకుని రావాలి

మీ వార్త ఆగస్టు 21 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరుతూ సూర్యాపేట పట్టణంలో యునైటెడ్ ట్రస్మా, ప్రైవేటు స్కూల్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో వందలాది మంది ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల గుండా వారు ర్యాలీ నిర్వహిస్తూ మాదకద్రవ్యాల నుండి విద్యార్థులను కాపాడాలని, మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు... ఉపాధ్యాయుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కొండ మల్లేపల్లి లో గంజాయి కి అలవాటు పడిన విద్యార్థులు తమ ప్రవర్తన మార్చుకోవాలని మందలించినందుకు గాను ప్రిన్సిపాల్ రూపారెడ్డిని దారుణంగా హత్య చేశారని ఈ సంఘటన ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర భయభ్రాంతులకు చేస్తుందని వారు అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం మందలిస్తారని అయినప్పటికీ కొందరు తల్లిదండ్రులు కూడా అర్థం చేసుకోవడం లేదని వాళ్ళు అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మద్దతు ఇవ్వాలని వారి పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని అన్నారు. చెడు అలవాట్లు నేర్చుకునే వీడియోల వలన విద్యార్థులు పాడవుతున్నారని కాబట్టి విద్యార్థులకు సెల్ ఫోన్ లను దూరంగా ఉంచాలని వారు తల్లిదండ్రులకు హితవుపలికారు. సమాజంలో జరుగుతున్నటువంటి హింసను అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ట్రాస్మా ప్రతినిధులు త్రివేణి హరి, ప్రకాష్ రెడ్డి, పగడాల ఉపేందర్ రెడ్డి, రామసాని శ్రీనివాస నాయుడు, ఖమ్మంపాటి భిక్షపతి, గాలి రమేష్, మారం లింగారెడ్డి, వెంపటి అజయ్ కుమార్, తీగల ఉపేందర్ రావు, నరసింహారావు, సోమరాజు,ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకుని రావాలి




ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరుతూ సూర్యాపేట పట్టణంలో యునైటెడ్ ట్రస్మా, ప్రైవేటు స్కూల్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో వందలాది మంది ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల గుండా వారు ర్యాలీ నిర్వహిస్తూ మాదకద్రవ్యాల నుండి విద్యార్థులను కాపాడాలని, మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు... ఉపాధ్యాయుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కొండ మల్లేపల్లి లో గంజాయి కి అలవాటు పడిన విద్యార్థులు తమ ప్రవర్తన మార్చుకోవాలని మందలించినందుకు గాను ప్రిన్సిపాల్ రూపారెడ్డిని దారుణంగా హత్య చేశారని ఈ సంఘటన ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర భయభ్రాంతులకు చేస్తుందని వారు అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం మందలిస్తారని అయినప్పటికీ కొందరు తల్లిదండ్రులు కూడా అర్థం చేసుకోవడం లేదని వాళ్ళు అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మద్దతు ఇవ్వాలని వారి పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని అన్నారు. చెడు అలవాట్లు నేర్చుకునే వీడియోల వలన విద్యార్థులు పాడవుతున్నారని కాబట్టి విద్యార్థులకు సెల్ ఫోన్ లను దూరంగా ఉంచాలని వారు తల్లిదండ్రులకు హితవుపలికారు. సమాజంలో జరుగుతున్నటువంటి హింసను అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ట్రాస్మా ప్రతినిధులు త్రివేణి హరి, ప్రకాష్ రెడ్డి, పగడాల ఉపేందర్ రెడ్డి, రామసాని శ్రీనివాస నాయుడు, ఖమ్మంపాటి భిక్షపతి, గాలి రమేష్, మారం లింగారెడ్డి, వెంపటి అజయ్ కుమార్, తీగల ఉపేందర్ రావు, నరసింహారావు, సోమరాజు, యాదాసు కృష్ణ, బాలకృష్ణ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# సంక్లిష్టమైన ఛాతీ వ్యాధుల శస్త్రచికిత్సలో 'మినిమల్లీ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జరీ' ప్రాముఖ్యతను తెలియజేస్తున్న సోమాజిగూడ యశోద హాస్పిటల్స్

మీ వార్త ఆగస్టు 21 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట, తెలంగాణ: ఊపిరితిత్తులు, అన్నవాహిక, ఛాతీ మధ్య భాగం (వీవఎఖుర్అఅబఎ), డయాఫ్రమ్ మరియు ఛాతీ గోడకు వచ్చే వ్యాధులను గుర్తించి చికిత్స చేయడానికి సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ అత్యాధునిక విధానాలను ఉపయోగిస్తోంది. ముఖ్యంగా మినిమల్లీ ఇన్వాసివ్, రోబోట్ సహాయంతో చేసే సర్జరీల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తోంది. ఊపిరితిత్తుల క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్, ఛాతీలో కణితులు వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. వ్యాధిని త్వరగా గుర్తించడం వల్ల, పేషేంట్లకు మరింత సురక్షితమైన ఆపరేషన్లను ఆసుపత్రి అందిస్తోంది. దీని ద్వారా ఖచ్చితమైన చికిత్స లభించడమే కాకుండా, పేషెంట్లు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి వెళ్లగలుగుతున్నారు.

థొరాసిక్ సర్జరీ అంటే గుండెను మినహాయించి, ఛాతీలో వచ్చే ఇతర వ్యాధులకు చేసే ప్రత్యేకమైన ఆపరేషన్. కొన్ని క్లిష్టమైన సమస్యలకు ఛాతీని పూర్తిగా తెరిచి చేసే ఓపెన్ సర్జరీ తప్పనిసరి అయినప్పటికీ, ఇప్పుడు ఆధునిక




పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వీడియో కెమెరా సాయంతో చేసే సర్జరీ (=ూబూ), రోబోట్ సహాయంతో చేసే సర్జరీ (=ూబూ) వంటి పద్ధతుల ద్వారా కేవలం ఒక చిన్న రంధ్రం లేదా కోతతో ఆపరేషన్లు చేస్తున్నారు. వీటివల్ల పేషేంట్లకు సర్జరీ కోత , నొప్పి చాలా తక్కువగా ఉంటాయి. ఆసుపత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం కూడా ఉండదు. పేషేంట్లు చాలా త్వరగా తమ పనులు తాము చేసుకోగలుగుతారు. డాక్టర్లు కూడా చుట్టుపక్కల ఉండే అవయవాలకు ఎలాంటి హాని కలగకుండా చాలా కచ్చితత్వంతో ఈ ఆపరేషన్ చేయగలుగుతారు.

సూర్యాపేట లోని ఒక ప్రైవేట్ హోటల్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి సి మాట్లాడుతూ.. "గత పదేళ్లలో ఛాతీ సర్జరీల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఈరోజుల్లో చిన్న కోతతో లేదా రోబోట్ సహాయంతో ఆపరేషన్లు చేస్తున్నాం. దీనివల్ల సంక్లిష్టమైన సమస్యలకు కూడా శరీరానికి పెద్దగా ఇబ్బంది కలగకుండా, కచ్చితంగా చికిత్స చేయగలుగుతున్నాం" అని చెప్పారు. "వ్యాధిని ముందుగానే గుర్తించడం, ఆధునిక సర్జరీ నైపుణ్యాలు మరియు అన్ని విభాగాల వైద్యులు కలిసి క్యాన్సర్‌కు వైద్యం చేయడం వల్ల పేషేంట్లకు అత్యుత్తమ చికిత్స అందుతోంది. వారు త్వరగా కోలుకొని సాధారణ జీవితం గడపగలుగుతున్నారు. ప్రతి పేషేంట్ కు వారి ఆరోగ్య పరిస్థితికి తగ్గట్టుగా, ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తూనే, ప్రేమతో కూడిన వైద్యం అందించడమే మా లక్ష్యం" అని ఆయన వివరించ

ఈ కార్యక్రమంలో యశోదా ఆసుపత్రి స్టాఫ్ ఉమేష్ సీనియర్ మేనేజర్, రాంప్రకాష్ అసిస్టెంట్ మేనేజర్ లు పాల్గొన్నారు

## పరమహంస సద్గురు ఫూలాజీ బాబా 101వ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి:**

**ఎమ్మెల్యే కోవా లక్ష్మి**



**ఆసిఫాబాద్, ఆగస్టు 21:** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్‌లో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు ఫూలాజీ బాబా 101వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ అధికారులను ఆదేశించారు.ఈ నెల 30వ తేదీన జరగనున్న జయంతి ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్,ఐటీడీఏ ఏ పి ఓ జనరల్ ఆత్రం భాస్కర్ పాల్గొన్నారు జయంతి ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రత్యేకంగా భక్తులకు తాగునీరు, భోజన వసతి, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, పార్కింగ్, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాదవ్ అంబాజీ సూచించారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు.జయంతి కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన వివిధ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించి, ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.

## తీన్మార్ మల్లన్నకు గజమాలతో ఘన స్వాగతం పలికిన పార్టీ నాయకులు

– బహుజన హక్కుల కోసం బలమైన పోరాటం

మనోహరాబాద్ మన మీ వార్త ఆగస్టు 22



మనోహరాబాద్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు మనోహరాబాద్ మండలంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయనకు పూల మాలలు వేసి సత్కరించారు పార్టీ నాయకులు మాట్లాడుతూ బహుజన హక్కుల కోసం బలమైన పోరాటం రాజ్యాధికారమే లక్ష్యంగా అందరు కృషి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారం తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మోతే మండల హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధించాలి

– వారి కుటుంబానికి న్యాయం చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బాలునాయక్

మీ వార్త ఆగస్టు 21 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట: మోతే మండలంలో జరిగిన హత్య కేసులో నిందితుడికి కఠినమైన శిక్షగా ఉరిశిక్ష విధించాలని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధారావత్ బాలునాయక్, గిరిజన ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు సురేష్ బానోత్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పలువురు నాయకులు, విద్యార్థులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొని మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోతే మండలంలో జరిగిన హత్య ఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు. ఘటనకు పాల్పడిన నిందితుడికి చట్టప్రకారం అత్యంత కఠినమైన శిక్ష విధించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతుల పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, పిల్లల విద్యాభ్యాసానికి ప్రత్యేక సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లంబాడి విద్యార్థి సేన అధ్యక్షులు వీరన్న నాయక్, గిరిజన శక్తి ఉపాధ్యక్షులు గూగుల్ సురేష్, లంబాడి విద్యార్థి సేన అధికార ప్రతినిధి రవి నాయక్, ప్రధాన కార్యదర్శి శివ నాయక్, ప్రభాకర్ నాయక్, వెంకన్న నాయక్, మధు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

**కరీంనగర్** : అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి నాగ విగ్నేష్ జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అర్హత సాధించాడు. ఇటీవల ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన అంతర్‌జిల్లా పోటీల్లో ప్రతిభ కనబరిచి, తమిళనాడులో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే ఉన్నతస్థాయిలో అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. రాకెట్‌బాల్ వేగవంతమైన ఇండోర్ క్రీడగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందని పేర్కొన్నారు. విద్యార్థులను వివిధ క్రీడా పోటీలకు ప్రోత్సహిస్తూ అవసరమైన వనరులు కల్పిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రిశక్తి ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన



**మెట్ పల్లి** శ్రావనమాస శుక్రవారం రోజున స్థానిక త్రిశక్తి ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి, దుర్గామాత, సరస్వతీ త్రిశక్తి అమ్మవార్లకు ఉదయం పంచామృతాలతో అభిషేకం చేసి, విశేషపూజలు నిర్వహించారు. తదనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవార్లకు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి అర్చకులు భక్తజనులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావన పెల్లి రాజారాం,ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నాయకుని పై జరిగిన దాడి అబద్ధం



**ములుగు** మాజీ ఆత్మచైర్మన్ చక్రపాణి పై బుధవారం జరిగిన దాడి పూర్తి అవాస్తావమని,సంఘటన జరిగిన సమయం లో కరీంనగర్ లో ఉన్నామని టేకులగూడెం క్వారీ నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, విక్రమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడిఏ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఇసుక క్వారీ లావాదేవీలా విషయంలో 20 లక్షలు ఇవ్వాల్సి ఉండగా క్వారీ నిర్వాహకులు ఇస్తామని తెలిపిన క్వారి కి వచ్చిన బిల్ మొత్తం స్వాహా చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి పైడాకుల అశోక్ మరియు లచపటేల్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు.ఈ విషయం పై మాకు ఎలాంటి సమందం లేదని ములుగు ఎస్పీ కి పిర్యాదు చేశామని, నిజానిర్ధారణ చేయాలనీ కోరామన్నారు.బీఆర్ఎస్ నేత వై.సతీష్ రెడ్డీ అండతో మా స్వంత,గత విబేధాలతో కాంగ్రెస్ పార్టీకి అంటగడుతున్నారు అని మండి పడ్డారు .కాంగ్రెస్ పార్టీకి మాకు ఎలాంటి సంబంధం లేదని క్వారి నిర్వాహకులు విక్రమ్ రెడ్డీ, ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాలు..

**జమ్మికుంట :** నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ, జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగడి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్, పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, మానవతా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపుని చ్చారు. సమాజంలో అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ సందేశాన్ని చాటిన మహనీయుడు గురు రవిదాస్ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు..

## మల్లికార్జున్ ఖర్గేకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి** విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేసిన మల్లికార్జున్ ఖర్గేవనపర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులతో కలిసి శుక్రవారం ఢిల్లీలో ఖర్గే గారి నివాసంలో ఆయనను కలిసి ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే మేఘారెడ్డి.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీఫార్మ్లను డబ్బులకు అమ్ముకున్నదంటూ, ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పై చర్యలు తీసుకోవాలనీ కోరారు.ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదు పై సానుకూలంగా స్పందించిన ఆయన పూర్తిస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి దంపతులు

**వనపర్తి** బలిజపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలోనూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠతోపాటు శ్రీ పోచమ్మ అమ్మవారి నాభి శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శ్రీమతి వాసంతి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మరియు పోచమ్మ అమ్మవారి నాభి శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం బసవ కళ్యాణ ఆశ్రమ పీఠాధిపతి, మహా తపస్వి పూజ్య షడా బసవలింగ అవధూత స్వామి వారి× ఆశీస్సులను మాజీ మంత్రి దంపతులు స్వీకరించారు. స్వామివారితో ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడి, వారి ఆశీర్వాదం పొందారు. ఈ పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో సమృద్ధి నెలకొనాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. అలాగే ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను గ్రామ ప్రజలు ఐకమత్యంతో కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసం, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఆలయాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డుల వారీగా ఓటర్ల కులాల గుర్తింపు

**రుద్రవరం :** వార్డుల వారీగా ఓటర్ల కులాల గుర్తింపు ప్రక్రియను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది చేపడుతున్న కులాల వారీగా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వము త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ, ఓసీల రిజర్వేషన్ కల్పించేందుకు ఓటర్ల కులాల గుర్తింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. రుద్రవరం మండలంలో 21 గ్రామపంచాయతీలలోనీ వార్డుల వారీగా ఓటర్ల కులాలను గుర్తించడం జరిగిందన్నారు. కులాల వారిగా గుర్తించిన ఓటర్ల జాబితాను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. కులాల వారీగా గుర్తించిన ఓటర్ల జాబితాను త్వరలో అధికారులు ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు బాలాంజనేయులు, ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

**హోళగుంద :** మండల వ్యాప్తంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ముఖ్యంగా శ్రావణమాసం శు క్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకోవడం అనవాయితీ. ఈ రోజున వరలక్ష్మి దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద,భూమి,శిక్షణ,ప్రేమ,కీర్తి,శాంతి,సంతోషం,శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి దేవి అమ్మవారి ఆలయంలో అర్చకులు విశేష పూజలు చేపట్టారు. అంతేకాకుండా మహిళలు ఇళ్లలో అమ్మవారికి విశేష పూజలు చేసి ముత్తైదువులను ఇంటికి పిలిచి పసుపు కుంకుమ గాజులతో వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

## మంత్రి కొండా సురేఖ పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం హాట్ కామెంట్స్



**హైద్రాబాద్ :** కొండా సురేఖ నియోజకవర్గం దాటితే ఆమెకు ఎవ్వరు ఓట్లు కూడా వేయరు కేటిఆర్, హరీష్ రావు ఎంకరేజ్ చేస్తేనే కొండా సురేఖ మాట్లాడుతుందనిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం అన్నారు.గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూతల్లి సురేఖ ,తండ్రి మురళి కలిసి సుస్మిత తో మాట్లాడిస్తున్నారుసుస్మిత నీ బిడ్డ కదాఆస్థులన్ని బిడ్డకు ఇవ్వట్లేదా?బీఆర్ఎస్ లో కొండా సురేఖ, మురళి ఏమి సంపాదించారో మాకు తెలుసుకాంగ్రెస్ పార్టీ కి కొండా సురేఖ చేసిన శ్రమ ఏంటి? అని ప్రశ్నించారు. కొండా సురేఖ ఎప్పుడైనా పార్టీ కోసం జైల్ కు పోయిందా?పక్క జియోజకవర్గంలో ఒక్క ఎమ్మెల్యేను గెలిపించావా సురేఖ?సుస్మిత పిల్ల కాదుఆమె అనుభవ శాలిసీఎం రేవంత్ రెడ్డి 24 గంటలు పార్టీ కోసం కష్ట పడ్డడుపార్టీని బ్రతికించాలని ఆలోచిస్తున్నారుకష్ట పడ్డ నాయకున్ని విమర్శిస్తారా?పార్టీ కోసం కష్టపడ్డది పీసీసి అధ్యక్షుడు గా రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డివీళ్లు అందరూ కష్ట పడితే కొండ సురేఖ పదవి అనుభవిస్తుందిఎన్నికల ముందు వరకు కొండా సురేఖ బీఆర్ఎస్ లో ఉందిహై కమాండ్ కు లాయల్ గా ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారుకార్యకర్తలు శ్రమిస్తేనే కొండా సురేఖ గెలిచింది అనిగుర్తుపెట్టుకోవాలన్నారుగెలిచి పార్టీకి కొండా సురేఖ చేసింది ఏంటిఎవరైనా పార్టీకి కట్టుబడి ఉండాల్సిందే. రేవంత్ రెడ్డి సోనియాగాంధీ ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆదేశాలతో నిద్ర పోకుండా రాష్ట్ర వ్యాప్తంగా తిరిగాడుగడీలను బద్దలు కొట్టిండు రేవంత్ రెడ్డి అని గుర్తించుకోవాలన్నారు.


# వనపర్తి బీసీ హాస్టల్‌లో బియ్యం పక్కదారి? - అక్రమాలపై దుమారం

- వనపర్తి బీసీ హాస్టల్‌లో అక్రమాల ఆరోపణలు
- విద్యార్థుల భోజనానికి కేటాయించిన బియ్యం పక్కదారి పట్టిందంటూ ఆరోపణలు
- బీసీ పొలిటికల్ జేఏసీ, పీడీఎస్‌యూ, బంజారా గిరిజన విద్యార్థి సమైక్య నేతల ఆరోపణలు
- అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు.. ఆదేశాలతో హాస్టల్‌కు చేరుకున్న తహసీల్దార్
- మీడియా సమక్షంలో బియ్యం నిల్వలు, రికార్డుల పరిశీలన.. పంచనామా
- హాస్టల్ వార్డెన్ నరేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్















ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగష్టు 21 మీ వార్త

వనపర్తి పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్‌లో ప్రభుత్వ నిధులు, సరుకుల నిర్వహణపై ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. విద్యార్థుల భోజనం కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న బియ్యం పక్కదారి పడుతోందని బీసీ పొలిటికల్ జేఏసీ, పీడీఎస్‌యూ, బంజారా గిరిజన విద్యార్థి సమైక్య నాయకులు ఆరోపించారు. హాస్టల్‌లోని పరిస్థితులపై అనుమానాలు వ్యక్తం చేస్తూ బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు.

**ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం...**

విద్యార్థుల భోజనం కోసం కేటాయిస్తున్న బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల వినియోగంపై సమగ్రంగా విచారణ జరపాలని నాయకులు అధికారులను కోరారు. ఫిర్యాదును పరిశీలించిన అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు వనపర్తి తహసీల్దార్ హాస్టల్‌కు చేరుకున్నారు. అక్కడ అందుబాటులో ఉన్న బియ్యం నిల్వలు, ఇతర సామగ్రి, రికార్డులను పరిశీలించారు.

**మీడియా సమక్షంలో పంచనామా...**

హాస్టల్‌లోని బియ్యం నిల్వలను పరిశీలించడంతో పాటు అక్కడ ఉన్న సరుకులు, స్టాక్ వివరాలు, సంబంధిత రికార్డులపై అధికారులు దృష్టి సారించారు. మీడియా సమక్షంలో పంచనామా నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే బియ్యం నిజంగా పక్కదారి పట్టిందా,ఎంత మొత్తంలో తేడా ఉంది. రికార్డులకు, భౌతిక నిల్వలకు మధ్య వ్యత్యాసం ఎంత, అనే అంశాలపై పూర్తి స్థాయి విచారణ అనంతరం స్పష్టత రావాల్సి ఉంది.

**స్టాక్ రిజిస్టర్.. వినియోగంపై ఆరా...**

ప్రభుత్వం నుంచి హాస్టల్‌కు ఎంత బియ్యం సరఫరా అవుతోంది, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రోజువారీగా ఎంత బియ్యం వినియోగిస్తున్నారు.స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలు, వాస్తవంగా ఉన్న నిల్వలు సరిపోతున్నాయా, సరఫరా తేదీలు, వినియోగ వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా,తదితర అంశాలు విచారణలో కీలకం కానున్నాయి.

**వార్డెన్‌పై చర్యలకు డిమాండ్...**

హాస్టల్‌లో అక్రమాలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా హాస్టల్ వార్డెన్ నరేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.

**విద్యార్థుల హక్కుల సొత్తు పక్కదారి పడకూడదు...**

ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం కేటాయిస్తున్న బియ్యం, నిత్యావసర సరుకులు ఎట్టి పరిస్థితుల్లోనూ పక్కదారి పట్టకూడదని విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టం చేశారు. హాస్టల్‌లోని స్టాక్, రికార్డులు, సరుకుల వినియోగంపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**విచారణలో ఏం తేలనుంది...**

ప్రస్తుతం హాస్టల్‌లో నిర్వహించిన పంచనామా, స్టాక్ పరిశీలన నేపథ్యంలో అధికారులు చేపట్టే తదుపరి విచారణపై ఆసక్తి నెలకొంది. బియ్యం నిల్వల్లో వాస్తవంగా లోటు ఉందా, ఉంటే దానికి కారణమేంటి, రికార్డుల్లో ఏమైనా తేడాలు ఉన్నాయా, సరుకుల వినియోగం నిబంధనల ప్రకారమే జరిగిందా, వంటి ప్రశ్నలకు అధికారుల సమగ్ర విచారణలో సమాధానం లభించాల్సి ఉంది. ప్రభుత్వం విద్యార్థుల కోసం కేటాయిస్తున్న ప్రతి కిలో బియ్యం సద్వినియోగం కావాలంటే క్షేత్రస్థాయిలో నిరంతర తనిఖీలు, పారదర్శకమైన స్టాక్ నిర్వహణ అవసరం. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆరోపణల్లో వాస్తవం లేకుంటే అధికారిక విచారణ ద్వారా అదే విషయాన్ని స్పష్టం చేయాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. వార్డెన్‌పై వచ్చిన ఆరోపణలను తుది వాస్తవాలుగా కాకుండా, విచారణలో తేలాల్సిన ఆరోపణలుగానే ఈ కథనంలో పేర్కొన్నాం అని సూచించారు...

# కొండా సురేఖకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు



**హైదరాబాద్ :** కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువని నేతలు తరచూ గొప్పగా చెప్పుకుంటారు. ఇప్పుడు అదే తెలంగాణ కాంగ్రెస్‌లో చిక్కులు తెచ్చి పెడుతోంది. రెండు రోజుల క్రితం మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన కామెంట్స్‌తో రాజుకున్న రాజకీయ సెగ ఆమె తల్లి పదవికి అంటుకునేలా కనిపిస్తోంది. తన కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని సురేఖ లేఖ రాసినా కాంగ్రెస్ నేతలు శాంతించడం లేదు. ఆమె రాజీనామా చేసినా ఓకే లేదా అధిష్ఠానమే ఆమె తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్‌కు చెందిన 15 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు సీఎల్పీలో సమావేశమయ్యారు. కొండ సురేఖ కుమార్తె వ్యాఖ్యలను ఖండించారు. దీనికి పూర్తి బాధ్యత కొండా సురేఖ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకే ఆమె పదవి నుంచి తప్పుకుంటే మర్యాదగా ఉంటుందని, లేకుంటే అధిష్ఠానం బర్తరఫ్ చేయాలని నినాదిస్తున్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాత్రి పగలు కష్టపడుతుంటే పార్టీ నేతలే ఆయన్ని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. విపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి తప్పుడు కూతలు కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సుస్మిత మాత్రమే కాదని, ఇకపై ఎవరు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్ఠానానికి, సీఎంకు ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ పోరు...బీఆర్ ఎస్ కు బలం**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు తీవ్రమవుతు న్నాయని, నాయకుల మధ్య సవతుల పోరు నడుస్తోందని సీపీఐ సీనియర్ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతల అంతర్గత విభేదాల కారణం వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పుంజుకుంటోందని ఆయన ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా తప్పులు చేయకుండా నిక్కచ్చిగా వ్యవహరించినప్పుడే మంత్రులు, కిందిస్థాయి అధికారులలో భయం ఉంటుందని నారాయణ పేర్కొన్నారు. సీఎం ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి పూర్తిస్థాయిలో పాలనపైనే దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో నిషేధిత 22ఏ భూముల నిబంధనలను కొందరు అధికారులు, నాయకులు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు నిరసనలు, ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలో తమ సీపీఐ పార్టీ భాగస్వామి కాదని, గడిచిన శాసనసభ ఎన్నికల్లో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని గుర్తుచేశారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా తాము ఇస్తున్న సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరుతో ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోందని హెచ్చరించారు.

**సురేఖకు వ్యతిరేకంగా కేసు**

తెలంగాణ మంత్రి కొండా సురేఖకు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. తన కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్య లతో ఇప్పటికే టీపీసీసీ ముందు వివరణ ఇచ్చుకున్న ఆమెకు, తాజాగా మరో రెండు అంశాలు రాజకీయంగా తీవ్ర ఇబ్బం దికరంగా మారాయి.కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌తో పాటు మరో ఐదుగురిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో 'అటెంప్ట్ టు మర్డర్' (హత్యాయత్నం) కేసు నమోదైంది. మేడిపల్లికి చెందిన గొంగడి హరికృష్ణ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. తనపై సుమంత్ బృందం ఇనుప రాడ్లతో దాడికి పాల్పడిందని బాధితుడు ఫిర్యాదు చేయగా, మొదట మేడిపల్లిలో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఆపై కేసును జూబ్లీహిల్స్‌కు బదిలీ చేశారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 109 కింద ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు, పార్టీ అంతర్గత రాజకీయాల్లో కొండా సురేఖకు వ్యతిరేకంగా అసమ్మతి గళం తీవ్రమైంది. సీఎల్పీ వేదికగా దాదాపు 20 నుంచి 30 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సమావేశమై ఆమె వైఖరిపై చర్చించడం సంచల నం రేపింది. కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని సురేఖ వివరణ ఇచ్చినా, ఆ వ్యాఖ్యలను ఆమె ఎందుకు ఖం డించలేదని సదరు ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్నారు. అయితే, కొందరు సీనియర్ మంత్రులు, సీనియర్ నాయకులు సురేఖకు మద్దతుగా నిలుస్తుండటంతో కాంగ్రెస్ వర్గపోరు పీక్స్‌కు చేరింది.

**చర్యలు తప్పవు**

మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఏమాత్రం సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ పర్యటన నుంచే ముఖ్య నేతలకు ఆయన గట్టి హెచ్చరికలు పంపినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.మూడు రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పరకాలలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తద్వారా రేవూరి అభ్యర్థిత్వాన్ని దాదాపు ఖరారు చేస్తూ స్పష్టమైన సంకేతాలిచ్చారు. అయితే, ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేలా.. ఆ మరుసటి రోజే మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ పరకాల నియోజకవర్గంలో సభ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా, వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి తానే పోటీ చేస్తానని ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ప్రకంపనలు సృష్టించింది.సీఎం పర్యటనకు స్థానిక మంత్రిగా ఉన్న కొండా సురేఖ గైర్హాజరు కావడం, ఆ వెంటనే ఆమె కుమార్తె ఈ వ్యాఖ్యలు చేయడం ఒక ప్రణాళిక ప్రకారమే జరిగిందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ పరిణామాలపై బుధవారం ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్.. అక్కడే కొందరు ముఖ్య నేతల వద్ద తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మరికొందరు సీనియర్ మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి, ఈ వ్యవహారంపై సీరియస్‌గా ఉన్నట్లు చెప్పారని సమాచారం.సీఎం ఆదేశాల మేరకు పీసీసీ క్రమశిక్షణా కమిటీ వెంటనే రంగంలోకి దిగింది. మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కుమార్తె చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని కోరింది. అయితే, "కుమార్తె చేసిన వ్యాఖ్యలకు నేనెలా బాధ్యురాలిని అవుతాను?" అని మంత్రి సురేఖ గురువారం సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందిస్తూ.. "సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఎవరికి వారు పోటీ చేస్తామని ప్రకటించుకోవడం సరికాదు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. మంత్రి సురేఖ వివరణను పరిశీలించాక తదుపరి చర్యలపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది" అని స్పష్టం చేశారు.

**నా టార్గెట్ రేవంత్ రెడ్డే**

మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

## ప్రజాపాలనలో ప్రభుత్వ కార్యాలయాలకు నూతన శాశ్వత భవనాలు

# ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు

**జగిత్యాల** దశాబ్దాలుగా అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దే భవనాల్లోనే పరిపాలన కొనసాగుతూ వస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పొంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇదే పరిస్థితి. గత పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన పాలకులు వీటిని పట్టించుకున్న పాపనపోలేదు. దీంతో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు వేగవంతమైన, మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించాలనే గొప్ప సంకల్పంతో సమీకృత శాశ్వత భవనాలే పరిష్కార మార్గమని నూతన ప్రభుత్వ కార్యాలయాల భవనాలకు ప్రజాప్రభుత్వం శ్రీకారంచుట్టిందని అన్నారు. అందులో భాగంగా ఈరోజు జగిత్యాల జిల్లాలో సహచర మంత్రి మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ రమణ , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులు , జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పలు ప్రభుత్వ నూతన కార్యాలయాల భవనాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపాలిటిలో రూ. 2.25 కోట్లతో నిర్మించనున్న ఆర్డీఓ కార్యాలయం, రూ. 2.25 కోట్లతో మెట్పల్లి మున్సిపాలిటిలో నిర్మించే ఆర్డీఓ కార్యాలయం, అదేవిధంగా రూ. 2.25 కోట్లతో ఎండపల్లిలో, రూ. 2.25 కోట్లతో భీమారం లో



నిర్మించనున్న తహసిల్దార్ కార్యాలయాలతో పాటు రూ. 1.40 కోట్లతో ముత్యంపేటలో నిర్మించనున్న మల్యాల సబ్రిజిస్ట్రార్ కార్యాలయం, రూ. 1.40 మెట్పల్లి సబ్రిజిస్ట్రార్ కార్యాలయ నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఇప్పటికే హైదరాబాద్ ఉఊఓఅ పరిధిలో అత్యంత అధునాతన హంగులతో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. వీటిని కూడా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంతరి సూచించారు.

# ముఖ్యమంత్రి విదేశీ పర్యటన అనుమతులపై కాంగ్రెస్ అనవసర రాజకీయం మానుకోవాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రానీచందర్ రావు**

**హైద్రాబాద్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రానీచందర్ రావు మాట్లాడారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, ముఖ్యమంత్రి విదేశీ పర్యటన అనుమతుల వ్యవహారంతో పాటు మెడికల్ విద్యార్థుల ఫీజుల సమస్యలపై ఆయన కీలక ప్రకటనలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**బీజేపీలోకి ప్రముఖ వైద్యుల చేరిక:**

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ నిపుణులు, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ పోస్ట్ గ్రాడ్యుయేట్, క్యాన్సర్ రిహాబిలిటేషన్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ విజయేందర్ , అలాగే ఎల్బీ నగర్ మేఘనా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రమోద్ ఎన్. రామచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ డాక్టర్స్ ఫెడరేషన్ ద్వారా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కమిటీలను నిర్మించి విశేష సేవలందిస్తున్న డాక్టర్ విజయేందర్ , తోటి వైద్యులందరి మద్దతును బీజేపీకి సమీకరిస్తూ పార్టీలో చేరడం ఎంతో శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రి విదేశీ పర్యటన అనుమతులపై స్పష్టత:**

ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఓఇం) పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వకపోవడం వెనుక ఎటువంటి రాజకీయ కోణం లేదని ఎన్. రానీచందర్ రావు స్పష్టం చేశారు. సీఎంతో పాటు వెళ్లే అధికారుల ప్రతినిధి బృందానికి పెట్టుబడులు, ఒప్పందాల కోసం సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇప్పటికే కేంద్రం అనుమతులు ఇచ్చిందని గుర్తుచేశారు. రాజ్యాంగబద్ధంగా ముఖ్యమంత్రులు లేదా మంత్రులు విదేశీ పర్యటనలకు వెళ్లే సమయంలో ఆ పర్యటన అధికారిక ఆవశ్యకత, ఆహ్వానించిన సంస్థల నేపథ్యం, హాజరయ్యే వ్యక్తుల స్థాయి, అంతర్జాతీయ ప్రోటోకాల్, డిప్లొమాటిక్ అంశాలు, భద్రతా ఏర్పాట్లు, ఎఫ్‌సీఆర్ఏ (ఈఅఖీం) నిబంధనలు తదితర కీలక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తర్వాతే విదేశాంగ శాఖ నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. గతంలో కాంగ్రెస్



నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో 2012లో నాటి అస్సాం కాంగ్రెస్ ముఖ్యమంత్రి తరుణ్ గొగొయ్ అమెరికా, ఇజ్రాయెల్ పర్యటనలను, అలాగే జార్ఖండ్ నాటి బీజేపీ సీఎం అర్జున్ ముండా థాయిలాండ్ పర్యటనను కేంద్రం తిరస్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అంతేకాకుండా నాడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ కి అమెరికా వీసా రాకుండా కాంగ్రెస్ ఎంపీలు, నాయకులు కుట్రపూరితంగా లేఖలు రాసిన చరిత్రను గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి గతంలో విదేశాలకు వెళ్లినప్పుడు కేంద్రం ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని, తాజా పర్యటనకు సంబంధించిన నిబంధనలు, విధివిధానాల లోపాల ప్రకారమే నిర్ణయం జరిగిందని, దీనిని రాజకీయం చేయవద్దని హెచ్చరించారు

**ప్రైవేట్ మెడికల్ కాలేజీల ఫీజు దోపిడీపై ఆగ్రహం రీఫండ్‌కు డిమాండ్:**

నీట్ ద్వారా ప్రవేశాలు పొందిన ఎంబీబీఎస్ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి ప్రైవేట్ మెడికల్ కాలేజీలు అక్రమంగా ఫీజులు వసూలు చేయడంపై శ్రీ ఎన్. రానీచందర్ రావు గారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగున్నర సంవత్సరాల కోర్సు ఫీజును ఐదు వాయిదాలలో చెల్లించాలని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (ంఈఖీఅ) నిర్దేశించినప్పటికీ, కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా ఐదేళ్ల పూర్తి ఫీజును వసూలు చేస్తూ ఒక్కో విద్యార్థి కుటుంబంపై ?13 లక్షల నుండి ?20 లక్షల వరకు అదనపు భారం మోపాయని మండిపడ్డారు. విద్యార్థుల నుండి అదనంగా వసూలు చేసిన ఫీజులను వెంటనే వాపస్ చేయాలని టీఏఎఫ్ఆర్‌సీ చైర్మన్ జస్టిస్ గోపాల్ రెడ్డి తో పాటు హైకోర్టు కూడా స్పష్టమైన తీర్పులిచ్చాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఆఓఇ) తక్షణమే జోక్యం చేసుకుని ఆయా ప్రైవేట్ కళాశాలల నుంచి విద్యార్థులకు ఫీజులు రీఫండ్ అయ్యేలా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుల పక్షాన బీజేపీ నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని డిమాండ్ చేశారు.

## మధాపూర్ కేసులో అరెస్టు డీసీపీ రితిరాజ్ క్లారిటీ అరెస్ట్ చేయలేదంటూ వస్తున్న ఆరోపణలు అవాస్తవం



**హైదరాబాద్** మధాపూర్ పోలీస్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 1238/2026 కేసులో నిందితుడి అరెస్టు వస్తున్న ఆరోపణలకు కూకట్పల్లి డీసీపీ రితిరాజ్ స్పష్టత ఇచ్చారు. ఆగస్టు 16న భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106(1) కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదైన వెంటనే ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్ను అదుపులోకి తీసుకుని మద్యం, డ్రగ్స్కు సంబంధించి ప్రాథమిక పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ఆ పరీక్షల్లో నెగెటివ్ ఫలితాలు వచ్చినట్లు వెల్లడించారు. అనంతరం నిందితుడి రక్త నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్కు పంపించామని తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేసి ఎంవీఐ తనిఖీకి పంపినట్లు చెప్పారు. ఎంవీఐ నివేదిక ఇంకా రావాల్సి ఉందని, అది కూడా దర్యాప్తులో కీలక ఆధారంగా ఉంటుందని పేర్కొన్నారు. సెక్షన్ 106(1) కింద నమోదైన నేరానికి గరిష్ఠంగా ఐదేళ్ల శిక్ష విధించే అవకాశం ఉన్నందున, ఏడేళ్లలోపు శిక్ష పడే నేరాల్లో అరెస్ట్ అవసరమా? లేదా? అనే అంశాన్ని ఃఔఔూ సెక్షన్ 35 ప్రకారం పరిశీలించాల్సి ఉంటుందని డీసీపీ తెలిపారు. అరెస్ట్కు సంబంధించి సుప్రీంకోర్టు ంతీనివబష్ట ఐబీఎజీతీ వర్సెస్ ూబిజీబివ నీట ఃతిష్ట్రజీతీ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలను కూడా దర్యాప్తు అధికారి పరిగణనలోకి తీసుకున్నారని చెప్పారు. ఆ సమయంలో అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేయాల్సిన పరిస్థితులు కనిపించలేదని, అందుకే ఃఔఔూ సెక్షన్ 35 కింద నోటీసు జారీ చేసి దర్యాప్తుకు సహకరించాలని ఆదేశించినట్లు డీసీపీ రితిరాజ్ వెల్లడించారు. నిందితుడిని అరెస్ట్ చేయకుండా పోలీసులు ఎవరికైనా అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలను డీసీపీ ఖండించారు. పోలీసుల నిర్ణయం పూర్తిగా చట్టపరమైన నిబంధనలు, కేసులో అప్పటివరకు అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగానే తీసుకున్నామని స్పష్టం చేశారు.

## సిఎం అమెరికా పర్యటన రద్దు వెనుక బీజేపీ కుట్ర

**– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడం వెనుక బీజేపీ నేతల కుట్రలు ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు ఆరోపించారుశు క్రవారం బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనే "వికసిత్ భారత్" లో తెలంగాణ రాష్ట్రం ఉండొద్దనే కుట్రలు ఉన్నాయని తమకు అర్థం అవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్న తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టింస్తోందని విహెచ్ ఆరోపించారు.మెజారిటీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జనాభా దామాషాలో న్యాయం జరగాలన్న రాహుల్ గాంధీగారి లక్ష్యం కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.కేంద్రం చేపట్టే జనగణన గణాంకాల్లో ఓబీసీ జనాభా లెక్కలు చూపకుండా బీజేపీ మోకాలడ్డుతుందని విహెచ్ విమర్శించారు.అచిఅ లో నిర్ణయం తీసుకున్న ప్రకారం ఈ నెల 25వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓబీసీ మహాసభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## బాడీ బిల్డింగ్ పేరిట ఇంజెక్షన్ల అక్రమ దందా.. నలుగురి అరెస్ట్..

**హైదరాబాద్ :** నగరంలో బాడీ బిల్డింగ్ పేరిట మెఫెంటర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను అక్రమంగా విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టైంది. టాస్క్‌ఫోర్స్ గోల్కొండ జోన్, గోషామహల్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరిలో ఇద్దరు ఇంజెక్షన్ల సప్లయర్లు, మరో ఇద్దరు వినియోగదారులు ఉన్నారు. నిందితుల నుంచి రూ.1.85 లక్షల విలువైన 50 మెఫెంటర్మైన్ సల్ఫేట్ వాయిల్స్‌తో పాటు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో వాయల్‌ను రూ.160కు కొనుగోలు చేసి, దాదాపు రూ.900కు విక్రయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ప్రధాన నిందితుడు ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్ నుంచి వాట్సాప్ ద్వారా ఇంజెక్షన్లను ఆర్డర్ చేసి, షాడోఫ్యాక్స్ కొరియర్ ద్వారా హైదరాబాద్‌కు తెప్పిస్తున్నట్లు గుర్తించారు.జిమ్‌లో పరిచయమైన ఇద్దరు యువకులు.. మొదట కండరాల పెంపు కోసం ఈ ఇంజెక్షన్లను వినియోగించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వాటి అక్రమ విక్రయాలపై దృష్టి సారించి గోషామహల్ ప్రాంతంలో కస్టమర్లకు విక్రయాలు సాగించినట్లు వెల్లడించారు. ఎంజే బ్రిడ్జి, భోలక్ష్మి మాత ఆలయం సమీపంలో కస్టమర్లకు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ అక్రమ దందా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పరమహంస సద్గురు ఫూలాజీ బాబా 101వ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి:**

**ఎమ్మెల్యే కోవా లక్ష్మి**



**ఆసిఫాబాద్, ఆగస్టు 21:** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్‌లో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు ఫూలాజీ బాబా 101వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ అధికారులను ఆదేశించారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న జయంతి ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్,ఐటీడీఏ ఏ పి ఓ జనరల్ ఆత్రం భాస్కర్ పాల్గొన్నారు జయంతి ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రత్యేకంగా భక్తులకు తాగునీరు, భోజన వసతి, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, పార్కింగ్, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాదవ్ అంబాజీ సూచించారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు.జయంతి కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన వివిధ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించి, ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.

## జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

**కరీంనగర్ :** అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి నాగ విగ్నేష్ జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అర్హత సాధించాడు. ఇటీవల ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన అంతర్‌జిల్లా పోటీల్లో ప్రతిభ కనబరిచి, తమిళనాడులో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే ఉన్నతస్థాయిలో అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. రాకెట్‌బాల్ వేగవంతమైన ఇండోర్ క్రీడగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందని పేర్కొన్నారు. విద్యార్థులను వివిధ క్రీడా పోటీలకు ప్రోత్సహిస్తూ అవసరమైన వనరులు కల్పిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రిశక్తి ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన



**మెట్ పల్లి** శ్రావనమాస శుక్రవారం రోజున స్థానిక త్రిశక్తి ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి, దుర్గామాత, సరస్వతీ త్రిశక్తి అమ్మవార్లకు ఉదయం పంచామృతాలతో అభిషేకం చేసి, విశేషపూజలు నిర్వహించారు. తదనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవార్లకు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి అర్చకులు భక్తజనులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావన పెల్లి రాజారాం,ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నాయకుని పై జరిగిన దాడి అబద్ధం




**ములుగు** మాజీ ఆత్మచైర్మన్ చక్రపాణి పై బుధవారం జరిగిన దాడి పూర్తి అవాస్తావమని,సంఘటన జరిగిన సమయం లో కరీంనగర్ లో ఉన్నామని టేకులగూడెం క్వారీ నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, విక్రమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడిఏ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఇసుక క్వారీ లావాదేవీలా విషయంలో 20 లక్షలు ఇవ్వాల్సి ఉండగా క్వారీ నిర్వాహకులు ఇస్తామని తెలిపిన క్వారి కి వచ్చిన బిల్ మొత్తం స్వాహా చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి పైడాకుల అశోక్ మరియు లచుపటేల్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు.ఈ విషయం పై మాకు ఎలాంటి సమందం లేదని ములుగు ఎస్పీ కి పిర్యాదు చేశామని, నిజానిర్ధారణ చేయాలనీ కోరామన్నారు.బీఆర్ఎస్ నేత వై.సతీష్ రెడ్డీ అండతో మా స్వంత,గత విబేధాలతో కాంగ్రెస్ పార్టీకి అంటగడుతున్నారు అని మండి పడ్డారు .కాంగ్రెస్ పార్టీకి మాకు ఎలాంటి సంబంధం లేదని క్వారి నిర్వాహకులు విక్రమ్ రెడ్డీ, ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## బిజినెస్

### సెప్టెంబర్ 1 నుంచి పెరగనున్న టాటా కార్ల ధరలు..
### ఏడాదిలో మూడోసారి పెంపు




టాటా కార్ల ధరల్ని పెంచబోతున్నట్లు టాటా మోటార్స్ సంస్థ ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుంచి టాటా కార్ల ధరలు పెరగనున్నాయి. మోడల్, వేరియెంట్‌ను బట్టి గరిష్ఠంగా రూ.25,000 వరకు కార్ల ధరల పెంపు ఉండే అవకాశం ఉంది. ఈ విషయాన్ని సంస్థ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుంచి తమ ప్యాసింజర్ వెహికల్స్ ధరలు పెరుగుతాయని వెల్లడించింది. యూనిఫాం ధరల పెరుగుదలని కంపెనీ ప్రకటించలేదు. అంటే, ఒక్కో వేరియెంట్‌పై ఒక్కో రకమైన పెంపు ఉండొచ్చు. టాటా మోటార్స్ సంస్థ ఈ ఏడాదిలో కార్ల ధరల్ని పెంచడం ఇది మూడోసారి. ఇంతకుముందు ఏప్రిల్ 1 నుంచి కార్ల ధరలు పెరగగా, ఆ తర్వాత జూలై 1 నుంచి మరోసారి ధరల పెంపును టాటా మోటార్స్ అమలు చేసింది. ఇప్పుడు సెప్టెంబర్ 1 నుంచి మూడోసారి ధరల్ని పెంచబోతుంది. ఏప్రిల్‌లో ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (ఐసీఈ) వెహికల్స్ ధరల్ని 0.5 శాతం పెంచింది. పెట్రోల్, డీజిల్.. రెండు రకాల వాహనాలపై ధరల్ని పెంచింది. ఆ తర్వాత జూలై 1 నుంచి మరో 1.5 శాతం ధరల్ని పెంచింది. టాటా మోటార్స్‌తోపాటు ఇతర వాహన సంస్థలు కూడా తమ ధరల్ని పెంచుతున్నాయి. హ్యుండాయ్ మోటార్ ఇండియా సంస్థ కూడా ఈ ఏడాది మూడుసార్లు ధరలు పెంచింది. చివరగా గత బుధవారం ధరల పెంపుపై ప్రకటన చేసింది. ఆ తర్వాత మారుతి సుజుకి సంస్థ కూడా తమ కార్ల ధరల్ని ఇటీవలి కాలంలో పెంచింది. ధరల పెరుగుదల నేపథ్యంలో టాటా కార్స్ కొనాలనుకుంటున్న వినియోగదారులు సెప్టెంబర్ 1 కంటే ముందు.. అంటే, ఈ నెల చివరిలోపు కార్లు కొనుక్కోవడం మంచిది. పెరగబోయే ధరల భారం నుంచి అప్పుడే తప్పించుకోవచ్చు.

### సాగు భూమిలో భారీ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ టవర్ ఏర్పాటు చేస్తే రైతులకు పరిహారం

చాలా చోట్లా భారీ విద్యుత్ టవర్లు చూసే ఉంటారు కదా. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో కూడా ఇలాంటి భారీ ఎత్తైన విద్యుత్ టవర్లు కనిపిస్తూ ఉంటాయి. రైతులు సాగు చేసే వ్యవసాయ భూమిలో వీటిని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను కొనసాగిస్తారు. అయితే రైతుల పొలాల్లో ఇలాంటి భారీ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ టవర్లు నిర్మించినప్పుడు రైతులకు పరిహారం చెల్లించే నిబంధనలు ఉన్నాయి. అయితే ఇది సాధారణంగా నెలనెలా అద్దె రూపంలో ఉండదు. టవర్ ఎక్కడ పడింది, విద్యుత్ లైన్ కింద ఎంత భూమి ప్రభావితమైంది, పంటలు/చెట్లు దెబ్బతిన్నాయా వంటి అంశాల ఆధారంగా పరిహారం ఉంటుంది. ఇలాంటి భారీ టవర్లు సాధారణంగా పవర్ ట్రాన్స్‌మిషన్ సంస్థలు నిర్మిస్తాయి. దేశవ్యాప్తంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ట్రాన్స్‌మిషన్ యుటిలిటీస్, అలాగే కొన్ని ప్రైవేట్ ట్రాన్స్‌మిషన్ సర్వీస్ ప్రొవైడర్స్ ప్రాజెక్టులను అమలు చేస్తాయి. తెలంగాణలో రాష్ట్ర స్థాయిలో ౧+౺=౹ాచీూజూ ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌ను ప్లాన్ చేసి, నిర్మించి, నిర్వహిస్తుంది.

# హోమ్ లోన్లు తీసుకున్నవారికి శుభవార్త

హోమ్ లోన్లు తీసుకునేవారికి ఆర్బీఐ గుడ్ న్యూస్ తెలిపింది. వడ్డీ రేట్లకు సంబంధించి కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. దీనికి సంబంధించి ఆర్బీఐ డ్రాఫ్ట్ ఫ్రేమ్‌వర్క్‌ను విడుదల చేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఫ్లోటింగ్ వడ్డీ రేట్లకు సంబంధించి కొత్త రూల్స్‌ను అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఆర్బీఐ రెపో రేటు ఆధారంగా వడ్డీ రేట్లను తగ్గించినప్పుడు బ్యాంకులు దీనిని తమ కస్టమర్లకు బదిలీ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయి. కొన్నిసార్లు ఏడాది వరకు సమయం తీసుకుంటున్నాయి. కొన్ని బ్యాంకులు వడ్డీ రేట్లను మార్చడం లేదు. దీని వల్ల ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించినా ఖాతాదారులు ప్రయోజనం పొందలేకపోతున్నారు. దీనిని గుర్తించిన ఆర్బీఐ.. లోన్లు తీసుకునేవారికి ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు అమలు చేయడానికి సంబంధించి కొత్త గైడ్ లైన్స్ జారీ చేసింది. హోమ్ లోన్లు తీసుకున్నవారికి ఆర్బీఐ శుభవార్త అందించింది. హోమ్ లోన్ల వడ్డీ రేట్లు ఫ్లోటింగ్ రేటు వడ్డీతో లింక్ అయి ఉంటాయి. ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించినప్పుడు బ్యాంకులు కూడా ఫ్లోటింగ్ రేటు వడ్డీ రేట్లను తగ్గించాల్సి ఉంటుంది. కానీ చాలా బ్యాంకులు సవరించేందుకు చాలా ఆలస్యం చేయడం వల్ల కస్టమర్లకు నష్టం జరుగుతుంది. ఈ సమస్యను గుర్తించిన ఆర్బీఐ.. రుణగ్రహీతలకు లాభం జరిగే కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఇక నుంచి ఆర్బీఐ నిర్ణయం తీసుకున్న 3 నెలలకే బ్యాంకులు తగ్గించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆర్బీఐ పరిమితులు విధించింది. వేగంగా రుణగ్రహీతలకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.




ప్రస్తుతం డ్రాఫ్ట్ రూల్స్ విడుదల చేయగా.. దీనిపై బ్యాంకులతో పాటు వివిధ వర్గాల నుంచి ఆర్బీఐ అభిప్రాయాలు స్వీకరిస్తోంది. సెప్టెంబర్ 11లోపు అభిప్రాయాలు తెలపాలని సూచించింది. అనంతరం దీనిని అనుగుణంగా ఏమైనా మార్పులు చేసి 2027 ఏప్రిల్ నుంచి అమలు చేస్తారు. అయితే ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచినా కూడా ఇదే నిర్ణయం వర్తిస్తుంది. అయితే కేవలం ఫ్లోటింగ్ రేట్ రుణాలకు మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయి. పర్సనల్ లోన్లు, వెహికల్ లోన్లు వంటివి స్థిర వడ్డీ రేటును కూడి ఉంటాయి. దీంతో పర్సనల్ లోన్లు, ఇతర లోన్లపై ఈ నిర్ణయాల ప్రభావం ఉండవు. హోమ్ లోన్లు ఎక్కువగా ఫ్లోటింగ్ రేటుతో అనుసంధానించబడి ఉంటాయి. దీని వల్ల హోమ్ లోన్లు తీసుకున్నవారికి ఊరటగా చెప్పవచ్చు. కానీ ఈ ప్రయోజనాలు పొందాలంటే వచ్చే నెల వరకు వేచి చూడాల్సి ఉంటుంది.

# స్విగ్గీపై కస్టమర్ రివేంజ్

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ సేవలపై వినియోగదారుల అసంతృప్తి మరోసారి తీవ్ర స్థాయికి చేరింది. గతంలో ఆర్డర్ చేసిన ఆహారం సుమారు రెండు గంటలు ఆలస్యంగా డెలివరీ కావడంతోపాటు కస్టమర్ కేర్ నుంచి సరైన స్పందన లభించకపోవడంతో ఆగ్రహానికి గురైన ఓ వినియోగదారుడు, ప్లాట్‌ఫామ్‌పై వినూత్న రీతిలో రివేంజ్ తీర్చుకున్న ఉదంతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సదరు కస్టమర్ తెలిపిన వివరాల ప్రకారం.. రూ.500 విలువైన మునుపటి ఆర్డర్ గంటల తరబడి ఆలస్యమైనప్పటికీ ఆర్డర్ రద్దుకు యాప్ యాజమాన్యం నిరాకరించింది. పైగా బాధ్యతనంతా వినియోగదారుడిపైనే నెడుతూ వంద శాతం క్యాన్సిలేషన్ ఛార్జీలు విధిస్తామని తెలిపింది. ఆటోమేటెడ్ చాట్‌బాట్‌లు, సరిగా స్పందించని కస్టమర్ సపోర్ట్ కారణంగా మానసిక క్షోభకు గురైన సదరు వ్యక్తి మరుసటి రోజు రూ.1,400 విలువైన క్యాష్ ఆన్ డెలివరీ ఆర్డర్‌ను ఉంచాడు. డెలివరీ ఏజెంట్ రాగానే దాన్ని నిరాకరించి రద్దు చేయడం ద్వారా తన నిరసన వ్యక్తం చేశాడు. ఈ ఘటన క్విక్ కామర్స్, ఫుడ్ టెక్ రంగంలో పడిపోతున్న సేవా ప్రమాణాలను,




కస్టమర్ కేర్ వ్యవస్థలలోని లోపాలను ఎత్తిచూపుతోంది. ఒకవైపు వినియోగదారులు సంస్థల బాధ్యతారాహిత్యాన్ని తీవ్రంగా ఖండిస్తుండగా, మరోవైపు ఈ తరహా ప్రతీకార చర్యల వల్ల స్థానిక రెస్టారెంట్లు, అల్పదాయక డెలివరీ భాగస్వాములే ఆర్థికంగా దెబ్బతింటారని రంగానికి చెందిన నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల హక్కులను కాపాడటంతో పాటు సంస్థల జవాబుదారీతనాన్ని నిర్దేశించే కఠిన నిబంధనలు తక్షణ అవసరమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

# భారత్‌తో రెండో టెస్టు..
# శ్రీలంక జట్టులోకి ఇద్దరు స్టార్ ప్లేయర్లు

కొలంబో వేదికగా ఆదివారం నుంచి ప్రారంభం కానున్న రెండో టెస్టుకు ముందు శ్రీలంక క్రికెట్ బోర్డు తమ జట్టులో కీలక మార్పులు చేసింది. స్టార్ బ్యాటర్లు కుశాల్ మెండిస్, పాథుమ్ నిస్సాంక గాయాల కారణంగా రెండో టెస్టుకూ దూరమయ్యారు. మరోవైపు తొలి టెస్టులో కాన్కషన్ (తలకు దెబ్బతగలడం)కు గురైన వికెట్ కీపర్ బ్యాటర్ దినేష్ చండీమల్ సైతం రెండో టెస్టుకు అందుబాటులో లేడు. దీంతో యువ బ్యాటర్ కామిల్ మిషార, ఆల్‌రౌండర్లు సహన్ అరచ్చిగెలను జట్టులో లంక సెలక్టర్లు చేర్చారు. ఇప్పటికే శ్రీలంక తరపున పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అరంగేట్రం చేసిన అరచ్చిగె.. కొలంబో టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్‌లో కూడా డెబ్యూ చేసే ఛాన్స్ ఉంది. 30 ఏళ్ల సహన్‌కు ఫస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు ఉంది. అరచ్చిగె ఇప్పటివరకు 85 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 4365 పరుగులతో పాటు 63 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు 25 ఏళ్ల కామిల్ మిషార కూడా ఇప్పటివకే లంక తరపున వన్డే, టీ20ల్లో అరంగేట్రం చేశాడు. టాపార్డర్‌లో దూకుడుగా ఆడడం అతడి స్పెషాలిటీ. అతడు సైతం ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యుత్తమ గణంకాలు సాధించాడు. ఇప్పటివరకు 49 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన మిషార..3521 పరుగులు చేశాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్ 187గా ఉంది. కాగా గాలే వేదికగా తొలి టెస్టులో శ్రీలంక 165 పరుగుల తేడాతో చిత్తు అయిన సంగతి తెలిసిందే. రెండో



టెస్టుకు శ్రీలంక జట్టు: లహిరు ఉదార, కామిల్ మిషార, పసిందు సూరియబండార, కమిందు మెండిస్ (వైస్ కెప్టెన్), ధనంజయ డి సిల్వా (కెప్టెన్), సహన్ అరచ్చిగె, సోనాల్ దినూష, నిరోషన్ డిక్వెల్లా, కేశర నువంత, ప్రభాత్ జయసూర్య, మిలన్ రత్నాయకే, లహిరు కుమార, అసిత్ ఫెర్నాండో, విశ్వ ఫెర్నాండో.

### హ్యారీ బ్రూక్ మెరుపులు..
### ఇంగ్లండ్ 409 పరుగుల భారీ స్కోర్

లీడ్స్ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ పట్టు బిగించింది. తొలుత బౌలింగ్‌లో పాకిస్తాన్‌ను 171 పరుగులకే కట్టడి చేసిన ఇంగ్లీష్ జట్టు.. అనంతరం బ్యాటింగ్‌లోనూ అదరగొట్టింది. తమ తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 409 పరుగుల భారీ స్కోర్ సాధించి ఆలౌటైంది. దీంతో ఆతిథ్య జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 238 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ జోరూట్(66), హ్యారీ బ్రూక్(91), లారెన్స్(51), కాక్స్(73) హాఫ్ సెంచరీలతో కదంతొక్కారు. ముఖ్యంగా బ్రూక్ వన్డే శైలిలో బ్యాటింగ్ చేస్తూ పాక్ బౌలర్లను ఉతికారేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఏకంగా 13 ఫోర్లు ఉండడం గమనార్హం. కాగా పాక్ బౌలర్లలో స్పిన్నర్ అలీ ఉస్మాన్ ఐదు వికెట్లతో సత్తాచాటాడు. అంతకుముందు పాక్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ పేసర్లు ఆలీ రాబిన్సన్



(5/51), జోష్ టంగ్ (5/46) పర్యాటక జట్టును దెబ్బ తీశారు. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (61), ఇమామ్-ఉల్-హక్ (42) ఆకట్టుకున్నప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. రెండో ఇన్నింగ్స్‌లో పాక్ బ్యాటర్లు తడబడుతున్నారు. మూడో రోజు లంచ్ సమయానికి పాక్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసింది.

## స్పోర్ట్స్

### టెండూల్కర్ కీలక నిర్ణయం..
### ఇకపై ఆ జట్టుకే ప్రాతినిధ్యం..!




దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడిగా మనందరికీ సుపరిచితుడైన అర్జున్ టెండూల్కర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌లో అవకాశాలు రాక.. ఇటు టీమిండియాకు ఆడాలన్న కల కలగానే ఉండిపోగా.. దేశవాళీలో మాత్రం ఒకేజట్టుకు ఆడాలని భావిస్తున్నాడు. నాలుగేళ్ల క్రితం గోవాకు మారిన అర్జున్.. ఇప్పట్లో తనకు జట్టు మారే ఉద్దేశం లేదంటున్నాడు. కెరీర్ పరంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారించనున్నాడు. కొన్నాళ్లుగా గోవాకు ఆడుతున్న అతడు ఈమధ్య ఆ జట్టు ఒమన్ పర్యటనకు దూరమయ్యాడు. దాంతో, టెండూల్కర్ జట్టు మారుతున్నాడనే వార్తలు వచ్చాయి. అయితే.. తాను మాత్రం గోవాకే కట్టుబడి ఉన్నానని చెబుతున్నాడీ పేసర్. 2022-23 సీజన్‌కు ముందు ముంబైను వీడి గోవాకు మారిన అతడు.. మరికొన్ని సీజన్లు జట్టు మారే ఆలోచన చేయడం లేదు. ఇప్పటివరకూ అర్జున్... గోవా తరఫున 50 వికెట్లు తీశాడు. ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్ అర్జున్ టెండూల్కర్‌ను ట్రేడ్ పద్ధతిన తీసుకుంది. ఒక పాడ్‌కాస్ట్ షోలో మాట్లాడిన అర్జున్ బెంచ్ మీద ఉండడం ఇష్టం లేకనే ముంబైని వదిలేశానని చెప్పాడు. అయితే.. లక్నో జెర్సీతో కూడా అతడి రాత మారలేదు. లీగ్ దశలో చివరి మ్యాచ్‌కు మాత్రమే అర్జున్‌కు అవకాశం దక్కింది. ఫస్ట్‌క్లాస్ ఎంట్రీకి ముందు అర్జున్ మహారాష్ట్ర, గోవా తరఫున 7 లిస్ట్ ఏ మ్యాచ్‌లు, 9 టీ20లు మాత్రమే ఆడాడు. రంజీ ట్రోఫీలో ఆడాలన్న తన కలను నిజం చేసుకున్నాడు. గోవా జట్టు తరఫున రంజీ ట్రోఫీలో బరిలోకి దిగాడు. పొర్‌వోరిమ్ స్టేడియంలో రాజస్థాన్‌తో ఎలైట్ గ్రూప్ సీ మ్యాచ్‌లో బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా తొలి మ్యాచ్ ఆడాడు.

# చిత్ర పరిశ్రమలో విషాదం..
# దిగ్గజ నటి ‘షావుకారు జానకి’ కన్నుమూత!



భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసిన అలనాటి ప్రముఖ సీనియర్ నటి ‘షావుకారు’ జానకి (94) తుదిశ్వాస విడిచారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో డిసెంబర్ 12, 1931న జన్మించిన శంకరమంచి జానకి (అసలు పేరు) రంగస్థల నటిగా తన కళా జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత రేడియో నాటికల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, 1950లో ఎన్టీఆర్ సరసన విడుదలైన సరికొత్త సంచలన చిత్రం ‘షావుకారు’ ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు. ఆ మొదటి చిత్రంతోనే ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా కావడంతో, ఆ సినిమా పేరే ఆమె ఇంటి పేరుగా మారిపోయింది. దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె అసాధారణ సినీ ప్రయాణంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సుమారు 400లకు పైగా చిత్రాల్లో నటించి రికార్డు సృష్టించారు. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక ‘పద్మశ్రీ’ అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# మగబిడ్డ పుట్టాడు..
# ‘కేరింత’ హీరోయిన్ పోస్ట్ వైరల్



తెలుగులో ‘కేరింత’ అనే సినిమాలో హీరోయిన్‌గా చేసిన సుకృతి తల్లయింది. మగబిడ్డకు జన్మనిచ్చిన విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ మేరకు ఓ ఫొటోని కూడా పోస్ట్ చేసింది. ఈ క్రమంలోనే పలువురు నెటిజన్లు ఈమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఢిల్లీకి చెందిన సుకృతి అంబటి.. చదువుకుంటున్న టైంలో డ్యాన్స్, యాక్టింగ్‌లోనూ ఆసక్తి చూపించేది. అలా దిల్ రాజు నిర్మించిన ‘కేరింత’లో భావన పాత్ర కోసం ఎంపికైంది. ఈ మూవీ హిట్ అయినా సరే అవకాశాలు రాలేదో ఆసక్తి లేదో తెలియదు గానీ మరో మూవీ చేయలేదు. యాక్టింగ్ కెరీర్ పక్కనబెట్టేసింది. ఇక నాలుగేళ్ల క్రితం అక్షయ్ సింగ్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. గత కొన్నాళ్లుగా ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూ వచ్చిన సుకృతి.. ఈ ఏడాది ఏప్రిల్‌లో తను ప్రెగ్నెన్సీతో ఉన్న సంగతి బయటపెట్టింది. ఇప్పుడు తనకు మగబిడ్డ పుట్టాడని చెప్పుకొచ్చింది.

## బాలీవుడ్ ఎంట్రీపై భాగ్యశ్రీ బోర్సేకు షాక్..
## ఆ వార్తల్లో నిజం లేదంటూ క్లారిటీ!

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ–సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ–సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. ‘మర్జావాన్’, ‘ఏక్ దివానే కీ దివానియత్’ వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. ‘యారియాన్ 2’, ‘చందు ఛాంపియన్’ వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన ‘మిస్టర్ బచ్చన్’ సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది.






# బాక్సాఫీస్ వద్ద ‘డీసీ’ జోరు..
# రూ.100 కోట్ల క్లబ్‌లోకి
# లోకేష్ కనగరాజ్ సినిమా!

టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన ‘డీసీ’ (ఊజ) సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల ‘దేవదాస్’ స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512